ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 13, జనవరి 2023 | 16 పేజీలు




## ఈ గడ్డ నుండే..
# విజ్ఞాన వీచికలు వీయాలి

- నన్ను జైల్లో పెట్టినపుడు కాపాడుకున్న గడ్డ ఇది
- ఇక్కడ నుండే దేశానికి దిక్సూచిగా మారుదాం
- విద్వేష రాజకీయాలపై చైతన్యవంతులమౌదాం
- ప్రజాస్వామ్యం బతకాలంటే ప్రజలు గెలవాలి
- సముద్రాన్ని తలపించేలా సీతమ్మసాగర్ ప్రాజెక్టు
- కొత్తగూడెం సభలో ముఖ్యమంత్రి కేసీఆర్
- భద్రాద్రి జిల్లాపై వరాలజల్లు
- కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు రూ.80 కోట్ల నిధులు
- ఇల్లెందు, మణుగూరు మున్సిపాలిటీలకు రూ.25 కోట్ల చొప్పున నిధులు
- ప్రతీ గ్రామ పంచాయతీకి రూ.10లక్షలు

మత విద్వేషాలతో మంటలు రేపే రాజకీయాలు సాగుతున్న వేళ పోరాటాల పురిటిగడ్డగా పేరున్న ఈ గడ్డ నుండే విజ్ఞాన వీచికలు వీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఎంతో చైతన్యం గల ప్రజలున్న ఈ జిల్లా నుండే దేశానికి దిక్సూచిగా నిలిచేలా చైతన్యవంతమైన సంకేతం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. గురువారం ఐడీవోసీ కలెక్టరేట్‌ను లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తనను అరెస్టు చేసి ఖమ్మం జైలులో పెట్టినపుడు ఈ జిల్లా ప్రజలు కడుపులో పెట్టుకుని తనను కాపాడుకున్న చరిత్ర ఉందని కొనియాడారు. అనేక కమ్యూనిస్టు ఉద్యమాలతో పాటు పోరాటాలకు పురుడు పోసిన ఈ గడ్డ మీద నుండే ఈ నెల 18న ఖమ్మంలో జరుగనున్న బహిరంగ సభ ద్వారా దేశ రాజకీయాలకు దిశా నిర్దేశం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రజా స్వామ్యం బతకాలంటే ప్రజలు గెలవాలని కానీ విద్వేషాలు రగిల్చే పార్టీలతో ప్రజలు గెలవకపోగా ఆ మంటల్లో అందరం కాలిపోతామని అన్నారు.

కొత్తగూడెం, జనవరి 12 - ప్రభాతవార్త:

వివరాలు 2లో..









16లో...

## ఏజెన్సీ కళాకృతులతో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎమ్మెల్యే వనమా ఘనస్వాగతం

## ఖమ్మం సిటీ బస్ స్టాండ్ ప్రారంభం



16లో...

## హిడ్మా క్షేమమే

మావోయిస్టుల ప్రకటన



2లో...



















# ఈ గడ్డ నుండే విజ్ఞాన వీచికలు వీయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

సీతారామా ప్రాజెక్టు పూర్తయితే సమృద్ధిగా సాగునీరు అందుతుందని తెలిపారు. 35 టీఎంసీల నిల్వతో సముద్రాన్ని తలపించే విధంగా సీతమ్మసాగర్ ప్రాజెక్టు ఉందని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతీ గ్రామానికి, గూడానికి, తండాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందిస్తున్నామన్నారు. కల్యాణలక్ష్మీ, ఇతర అనేక సంక్షేమ కార్యక్రమాలు, వృద్ధులకు ఇచ్చే పెన్షన్, కడుపునిండా తిండేపెట్టే సివిల్ సప్లై బియ్యం ఇలా మనిషి పుట్టినప్పటి నుంచి కాటికి పోయేంత వరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎంఆర్ఎఫ్‌ను అందిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రతీ సారి నా వద్దకు వచ్చి నియోజకవర్గ అభివృద్ధికి చర్చించేవారన్నారు. కొత్తగూడెం మొర్రేడువాగు ఉధృతి వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిధులను కూడా మంజూరు చేస్తామన్నారు. జర్నలిస్టుల గురించి మాట్లాడుతూ... సింగరేణి స్థలాన్ని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను త్వరలోనే ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న 481 గ్రామ పంచాయతీలు ఉన్నాయన్నారు. చాలా వరకు అన్ని పంచాయతీలు ఏజెన్సీ పంచాయతీలుగానే ఉన్నాయని తెలిపారు. గోదావరికి అవతల ఉన్న ప్రాంతంలో త్రీఫేస్ కరెంట్ లేదని చెప్పడంతో ఆ సమస్యను పరిష్కరించామన్నారు. మారుమూల ప్రాంతాల్లో కూడా త్రీఫేస్ కరెంట్‌ను అందిస్తున్నామని వివరించారు. 481 గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కోసం గ్రామానికి రూ.10 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నామని, వాటిని ప్రజా కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. జిల్లాలో మొత్తం నాలుగు మున్సిపాలిటీలు ఉన్నాయని, అందులో హైదరాబాద్, సికింద్రాబాద్‌లాగా కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలు, అదే విధంగా ఇల్లెందు, మణుగూరు మున్సిపాలిటీలు ఉన్నాయని తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలు పెద్దవని ఎక్కువ జనాభా ఉన్నారన్నారు. వీటి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు తలా ఒక రూ.40 కోట్ల చొప్పున మిగిలిన రెండు మున్సిపాలిటీలకు రూ.25 కోట్ల చొప్పున ప్రత్యేక నిధులను విడుదల చేస్తున్నామన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఎమ్మెల్యే వనమాకి తృప్తి కలిగించిందని అనుకుంటున్నామన్నారు. తాను రూ.80 కోట్లను పాల్వంచకు, కొత్తగూడెంకు కేటాయించానన్నారు. ఆ పనులు చేయించాలని కోరారు. ఇక్కడ ఒక మైనింగ్ ఇనిస్టిట్యూషన్ వచ్చిందని ఇక్కడ మైనింగ్ యాక్టివిటీ ఉంది కాబట్టి క్రమక్రమంగా దాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. మైనింగ్ కాలేజీని పూర్తిస్థాయిలో ఇంజనీరింగ్ కాలేజీగా హాస్టల్ భవనం, తరగతి గదులను మంజూరు చేస్తామన్నారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఈ విషయాన్ని చూడాలని చెప్పారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీఎస్ డాక్టర్ శాంతి కుమారి, సీఎంవో ప్రత్యేక కార్యదర్శి స్మితా సబర్వాల్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**– సీఎం పర్యటన విజయవంతం కావడం పట్ల కలెక్టర్ హర్షం**

రాష్ట్రముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా సమీకృత కలెక్టరేట్ భవనం అంగరంగ వైభవంగా ప్రారంభించుకోవడం పట్ల కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు, ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్ తదితర ఇతర ప్రజాప్రతినిధులు, సీఎస్ డాక్టర్ శాంతి కుమారి, సీఎంవో ప్రత్యేక కార్యదర్శి స్మితా సబర్వాల్ హాజరుకావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించడంలో సహకరించిన జిల్లా ప్రజా ప్రతినిధులకు, పాత్రికేయులకు, జిల్లా ప్రజలకు, అధికారులకు, అనధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. నూతన కలెక్టరేట్ భవనం అద్భుతంగా నిర్మించున్నారని, ఎటు చూసినా పచ్చని వాతావరణం కనిపిస్తుందని సీఎం అభినందించారు. చాలా సంతోషంగా ఉందని అన్నారు. నేటి నుంచి అన్ని శాఖలు ఒకే సముదాయంలోకి రానున్నాయని, తద్వారా జిల్లా ప్రజలకు సుపరిపాలన అందుబాటులోకి రానుందని అన్నారు.

# హిడ్మా క్షేమమే

## మావోయిస్టుల ప్రకటన

**ప్రభాతవార్త, చర్ల**

ఖమ్మం జిల్లాకు ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో జరిగిన కాల్పులపై మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. మావోయిస్టు అగ్రనేత మాడావి హిడ్మా అలియాస్ సంతోష్ చనిపోలేదని అందులో పేర్కొన్నారు. ఆయన చనిపోయినట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని తెలిపారు.

హిడ్మా సురక్షితంగా ఉన్నాడని దక్షిణ బస్తర్ కమిటీ కార్యదర్శి గంగ, అల్లూరి సీతరామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరుతో విడుదలైన వేరువేరు ప్రకటనల్లో మావోయిస్టులు తెలిపారు. వారి లేఖలోని వివరాల ప్రకారం.. అటవీ ప్రాంతంలోని కొండలపై పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు డ్రోన్‌లు, హెలికాప్టర్‌లతో దాడులు చేశారు. గత ఏడాది ఏప్రిల్‌లోనూ వైమానిక బాంబు దాడి జరిగింది. మావోయిస్టు పార్టీ నాయకత్వం, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీని దెబ్బతీయాని వందల సంఖ్యలో బాంబులు పేల్చారని తెలిపారు. వచ్చే ఎన్నికల లోపు మావోయిస్టులను ఏరివేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించారు. దీనిలో భాగంగానే మాపై ఈ దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ భీకర దాడుల కారణంగా ప్రజలు పోలాలకు వెళ్లలేకపోతున్నారని, దేశంలోని పాలకవర్గాలకు వ్యతిరేకంగా ప్రపంచంలోని అన్ని ప్రగతిశీల, ప్రజాస్వామ్య కూటములు ఏకం కావాలని అని మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు.

హిడ్మా కోసం కొంత కాలంగా చత్తీస్‌గడ్ పోలీసులతో పాటు సీఆర్పీఎఫ్ కోబ్రా బలగాలు, తెలంగాణ గ్రేహౌండ్స్ బలగాలు విస్తృతంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయని, నాలుగు నెలల కిందట సైతం భద్రతా బలగాల ఆపరేషన్ నుంచి హిడ్మా తప్పించుకున్నాడని, చత్తీస్‌గడ్–తెలంగాణ–ఒడిశా సరిహద్దుల్లో హిడ్మా తన అనుచరులతో మకాం వేసినట్లు బలగాలకు తాజాగా సమాచారం అందడంతో బీజాపూర్–సుక్మా సరిహద్దులో ధరేబీ–కామరతోగు మధ్య కూబింగ్ నిర్వహించాయని తెలిపారు. ఈ సమయంలో ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయని, ఈ ఘటనలో గాయపడిన భద్రతా బలగాలను తీసుకువచ్చేందుకు వెళ్లిన హెలికాప్టర్‌పై మావోయిస్టులు కాల్పులు జరిపారని, ఈ ఘటనలోనే హిడ్మా మృతి చెందినట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగిందని, అయితే ఈ ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని హిడ్మా క్షేమంగా ఉన్నాడని మావోయిస్టులు ఈ లేఖల ద్వారా ప్రకటించారు. కాగా హిడ్మా క్షేమంగా ఉన్నట్లు కానీ దీనిపై రాత్రి వరకు ఎలాంటి స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో మావోయిస్టులు లేఖ విడుదల చేశారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

వైరా, జనవరి12,(ప్రభాతవార్త):
స్థానిక వాణి వివేకానంద విద్యాలయం వైరాలో గురువారం స్వామి వివేకానందుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ వాణి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులతో రకరకాల డ్యాన్స్ పోటీలు, డిబేట్లు అలరించాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్, ప్రిన్సిపాల్లు మాట్లాడుతూ వివేకానందుని జీవితం అందరికీ స్పూర్తిదాయకం అని,వివేకానందుని సూక్తులు మనిషికి మనోబలాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి



జనార్దన్, డ్యాన్స్ మాస్టర్ కిరణ్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివేకానంద బోధనలు, సిద్ధాంతాలు యువత ఆదర్శంగా తీసుకోవాలి

సత్తుపల్లి, జనవరి 12, (ప్రభాతవార్త):
స్వామి వివేకానంద బోధనలు, సిద్ధాంతాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. గురువారం స్వామి వివేకాంద జయంతి సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వివేకానందుని విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడని కొనియాడారు. స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడం



జరుగుతుందని ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణ, బీజేపీ నాయకులు నాయకుడు ఉడతనేని అప్పారావు, ప్రభాకర్‌రెడ్డి, కూసంపూడి మధుసూదన్‌రావు, ప్రసాద్, పట్టణ బీఆర్ఎస్ అ ధ్యక్ష, కార్యదర్శులు ఎస్కె. రఫీ, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, కౌన్సిలర్‌లు షేక్ చాంద్‌పాషా, అద్దంకి అనీల్, మట్టా ప్రసాద్, వీరవనేని రాధిక బాబీ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

సత్తుపల్లి, జనవరి 12, (ప్రభాతవార్త):
మండల పరిధిలోని గంగారం 132/33 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9. గంటల నుంచి మధ్యాహ్నం 2. గం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగు తుందని సత్తుపల్లి డీఇ (ఆపరేషన్) ఎల్. రాములు శుక్రవారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. గంగారం 33ఫీడర్ పైన వున్న గంగారం, కిష్టాపురం, పాకలగూడెం, గ్రామాలకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే వేంసూరు మండల పరిధిలోని ఉన్న 6 సబ్ స్టేషన్‌లకు (గూడూరు, రాయుడుపాలెం, భీరపల్లి, కందుకూరు, వేంసూర్, లింగపాలెం) సింగిల్ ఫేజ్ సప్లయ్ మాత్రమే ఇవ్వబడుతుందని డీఇ రాములు తెలిపారు.

## ఓసీలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



సత్తుపల్లి, జనవరి 12, (ప్రభాతవార్త):
సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో సింగరేణి యాజమాన్యం ముద్రించి నటువంటి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓసీ ఉద్యోగులకు, సిబ్బందికి ఈ క్యాలెండర్‌ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలలో ఎస్ఓ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ రామదాసు, సీనియర్ పీవో దేవదాస్, సురేష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఉపేంద్ర చారి, బానోత్ శ్రీనివాస్ రాంబాబు, సురేష్, యూసఫ్, అప్రోస్, పొట్టి కిరణ్, రమేష్, రవి, మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

**కిష్టారంలో క్యాలెండర్ ఆవిష్కరణ :** కిష్టారం ఓసీలో శుక్రవారం సింగరేణి యాజమాన్యం పంపిణీ చేసినటువంటి నూతన క్యాలెండర్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఓసీ పీఓ నర్సింహారావు, మేనేజర్ వెంకటేశ్వరరావు హాజరై ఉద్యోగులకు క్యాలెండర్‌లను పంపిణీ చేశారు. ఇంజనీర్ వీరప్రసాద్, ఫిట్ సెక్రటరీ గద్దె మురళీ కృష్ణ (టీబీజీకెఎస్),సీనియర్ పీవో విజయ్ సందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.



## దాతృత్వం చాటిన అశ్రేషారెడ్డి

సత్తుపల్లి, జనవరి 12, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని నారాయపురం గ్రామానికి చెందిన ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృ ష్ణారెడ్డి కుమార్తె అశ్రేషారెడ్డి అతి పిన్న వయస్సులోనే పెద్ద మనసులో పలువురు రోగులకు రూ. 42వేలు ఆర్థిక సహాయాన్ని అందించి దా తృ త్వా న్ని చాటుకుంది. ఖాళీ సమయంలో ఓ సాఫ్ట్ వేర్ కంపెనీలో పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తూ వచ్చిన జీతంతో గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారి వైద్యం నిమిత్తం ఆఆర్థిక సహాయం అందజేస్తూ తండ్రి హరికృష్ణ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేసింది

## నూతన లగ్జరీ బస్సులు ప్రారంభించిన సండ్ర



సత్తుపల్లి, జనవరి 12, (ప్రభాతవార్త):
సత్తుపల్లి బస్సు డిపోలో నూతనంగా కొనుగోలు చేసినటువంటి రెండు సూపర్ లగ్జరీ బస్సులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం ప్రారంభించారు. సురక్షితంగా ప్రయాణించి గమ్యాలకు చేరుకునేందుకు ఈ బస్సులు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రయాణికులు ఈ ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతనంగా కొనుగోలు చేసిన సూపర్ లగ్జరీ బస్సులు హైదరాబాదు, తిరుపతికి ఈ బస్సులు సర్వీస్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యమ్రంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,ఆర్టీసీ డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, ఏఎంఎఫ్ వెంకట నారాయణ, ఆఫీస్ సూపరిండెంట్ జయరాజు, గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించి దామోదర్‌రెడ్డి

కామేపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త):
తెలంగాణ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, కామేపల్లి జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా నూతనంగా నియమించబడిన మాణికరావుఠాకరేని గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి చేతుల మీదుగా జడ్పీ టీసీ ప్రవీణ్‌నాయక్ నూతన క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహమ్మద్ జావిద్, టీపీసీసీ సభ్యులు వడ్డె నారాయణ, మద్ది వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### లక్ష్మతండ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం




కల్లూరు, జనవరి 12, (ప్రభాతవార్త
మండల పరిధిలోని లక్ష్మతండా గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంను గ్రామ సర్పంచ్ ధరావత్ మోహన్ ప్రారంభించారు. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ కె. మమత ఆధ్వర్యంలో 32 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స, నాలుగు పశువులకు సాధారణ చికిత్స, 28 దూడలకు నట్టల నివారణ మందు తాగించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ టి. వెంకటేశ్వర్లు, బి. మాధవి, ఖమ్మంపాటి అప్పారావు, బి. విజయ్‌కుమార్, పి. వెంకటేశ్వర్లు, డి. రవికుమార్, బి. వెంకటేశ్వర్లు, బి. కృష్ణ ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభలో ముగ్గుల పోటీలు



కల్లూరు, జనవరి 12, (ప్రభాతవార్త
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్థానిక ప్రతిభ విద్యాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు గురువారం ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా విద్యాసంస్థల డైరెక్టర్ లక్కినేని ప్రసాద్ బహుమతి ప్రధానం చేశారు. అలాగే కల్లూరు మండలంలో పలు ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థినిలు వేసిన ముగ్గులు మురిసిపోతున్నాయి. అందంగా, మంచిగా వేసిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేశారు.

## యూనివర్సల్ విద్యాలయంలో ముగ్గుల పోటీలు



తల్లాడ, జనవరి 12, (ప్రభాతవార్త
స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు, ఉపాధ్యాయులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా, అన్నారుగూడెం పాఠశాల హెచ్ఎం గుజ్జు సరోజిని న్యాయ నిర్ణేతగా వ్యవహరించగా, విజేతలకు కరస్పాండెంట్ టికె. ప్రసన్నన్, మేరీ సోఫియా బహుమతులు అందజేశారు. అనంతరం హెచ్ఎం సరోజినిను సన్మానించి, జ్ఞాపిక అందజేశారు.

## ముచ్చర్ల పంచాయతీలో రూ.50లక్షలతో అభివృద్ధి పనులు

**కామేపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సుమారు రూ.50లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టనున్నామని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ స్పష్టం చేశారు. గురువారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో ఆమె ప్రసంగించారు.అనంతరం కంటి వెలుగు కార్యక్రమంపై ఇంటింటా ప్రచారం నిర్వహించి గ్రామస్తులను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పివిఎస్ఎన్ గుప్తా, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, పాలకవర్గ సభ్యులు హన్మంతరావు,వెంకటేశ్వర్లు,మూడ్ మహేందర్, రాణి పాల్గొన్నారు.




## న్యూస్కాలర్ కాన్వెంట్‌లో సంక్రాంతి సంబరాలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



సంక్రాంతి సందర్భంగా మొరంపల్లి బంజరలోని న్యూస్కాలర్‌హై స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఆశిక్‌లైక్ ఆధ్వర్యంలో విద్యార్థినిలుచే ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగరంలోని దాసాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్ మాట్లాడుతూ .. భారతదేశ ఔన్నత్యానికి మరో మారుపేరు అయిన స్వామి వివేకానంద సూక్తులు ప్రపంచానికి ఎంతో ఆదర్శమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి జెట్టి వెంకటరాజు, ప్రధాన కార్యదర్శి కుర్సం వసంతరావు, కే.త్రినాథరెడ్డి, పూనెం ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

సీఎం కేసీఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన దృష్ట్యా జిల్లా అభివృద్ధికి ఇస్తానన్న నిధుల గురించి, పోడు భూముల సమస్య గురించి, భద్రాచల ప్రాంతం, రామాలయ అభివృద్ధి గురించి, గోదావరి వరద విపత్తుకు శాశ్వత పరిష్కారంగా ఇస్తానన్న రూ.100 కోట్ల గురించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎక్కడ నిలదీస్తరో అని భయమేసి పోలీసు వారిని అడ్డుపెట్టుకొని గురువారం ఉదయం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అక్రమంగా నిర్బంధించారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు.. ఎమ్మెల్యేతో పాటుగా ఈ దుశ్చర్యను ఖండించిన వారిలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వామి వివేకనంద జయంతి వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



హిందువుగా జన్మించు, హిందువుగా జీవించు, హిందువునని గర్వించు, హిందువుగానే మరణించు, పర మతాలను గౌరవించుకుని మనం ముందుకు వెళ్లినప్పుడే స్వామి వివేకానందుని బోధనలకు సార్థకత లభిస్తుందని, గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నకుమారి విద్యార్థులకు సూచించారు. గురువారం భద్రాచలంలోని డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానందుని జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు ఎన్ఎస్ఎస్, బృందంతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. స్వామి వివేకానందుడు యువతకు విలువైన సందేశాలను వివరిస్తూ కెరటం నాకు ఆదర్శమని, ఎందుకంటే పడినందుకు కాదు పడిన లేచినందుకు అని వివేకానందుని ఘనతను విద్యార్థులకు తెలియజేస్తూ వివేకానందుడు చూపిన బాటలో నడిచి ఆయన బోధనలను ఆచరణలో పెట్టుకుని మనం కూడా పదిమందికి సహాయపడేలా మార్గాన్ని ఎంచుకోవాలని అన్నారు. డిగ్రీ కళాశాలలో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థినిలు చురుకుగా పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారని, చూపరులకు ఈ ముగ్గులు ఆకట్టుకున్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.మనీషా, ఏవో ప్రమీల, ఎన్ఎస్ఎస్ పిఓ బి.సుజాత, ఎన్ఎస్ఎస్ సభ్యులు బాలాజీ, రమాదేవి, రాజేష్, కవిత, సుజాత, కరుణ్, అరవింద్, శృతి, అధ్యపక బృందం పాల్గొన్నారు.

## సెయింట్‌థెరిస్సా హై స్కూల్లో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో గల సెయింట్‌థెరిస్సా హై స్కూల్ (ఇంగ్లీష్‌మీడియం) సిల్వర్ జూబ్లీ వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలను ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఓసిడి ఫాదర్ జయరాజు బొల్లికొండ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాల మేనేజర్ ఫాదర్ సతీష్ అధ్యక్షతన జరగగా ఫాదర్ జయరాజు మాట్లాడారు. సిల్వర్ జూబ్లీ సంబురాల నేపథ్యంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సబికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ రకాల వేషధారణలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు ఫాదర్స్‌ను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఇదే పాశాలలో విద్యను అభ్యసించి ఉద్యోగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గురువలను పూలమాఆలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు సిల్వర్ జూబ్లీ మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ ఫాదర్ సతీష్, పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ అజయ్‌కుమార్, పాఠశాల హెచ్.ఎం సులేమాన్, ఉభయ తెలుగు రాష్ట్రాలలోని వివిధ పాఠశాలలకు చెందిన ఫాదర్స్ మైఖేల్, సేవియర్, గిల్బర్ట్, ఆంటోనీ, ఆంటోనీ లోపాస్, బెర్నాడు, తోమాస్, విజయరావు, దేవరాజు, పాఠశాల ప్రైమరీ హెచ్ఎం చెన్నం సుదర్శన్‌రావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బట్టా విజయ్‌గాంధీ అరెస్టును ఖండించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల పోలీసులు గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగూడెం పర్యటన దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ నాయకుడు, పీసీసీ సభ్యుడు బట్టా విజయ్‌గాంధీని అరెస్టు చేశారు. ఈ ఘటనను బూర్గంపహాడ్ మండలంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రతిపక్షాలను అకారణంగా, ముందస్తుగా అరెస్టు చేయడం ప్రభుత్వం యొక్క పిరికిపంద చర్య అని, అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడం రాజ్యాంగ అపహాస్యమని, కేసీఆర్ భద్రాద్రి పర్యటనకు ముందే జిల్లాకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాకోణంలో అడగడం కూడా తెలంగాణ ప్రభుత్వానికి భంగం వాటిల్లేలా ఉందని, ప్రశ్నించే గొంతులను అణచి వేయాలని చూస్తే భవిష్యత్తు రోజుల్లో ప్రజా ఉద్యమాలు తప్పవని, ప్రజాస్వామ్య దేశంలో చట్టం ప్రతి ఒక్కరికి సమానమేనని, స్వపక్ష, విపక్ష అనే తేడా లేకుండా రాజ్యాంగ పరిరక్షకులు బాధ్యతగా మెలగాలని, బట్టా విజయ్‌గాంధీని బేషరతుగా విడుదల చేయాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున శాంతియుత నిరసన కార్యక్రమం చేపడతామని డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు పాయం వెంకటేశ్వర్లు, తాటి వీరాంజనేయులు టౌన్ అధ్యక్షుడు మంద నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15వ యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత 15 సంవత్సరాలుగా మిత్రుని జ్ఞాపకార్థంగా బూర్గంపహాడ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి యూసుఫ్ మోమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని టోర్నమెంట్‌ని ఐటీసీ టిఎన్‌టియుసీ ప్రెసిడెంట్ కనకమేడల హరిప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15వ సంవత్సరాల క్రితం యూసఫ్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అతని జ్ఞాపకార్థంగా బూర్గంపహాడ్ యువత ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం చాలా గొప్ప విషయమని వారి మిత్రులను కొనియాడారు. తమ చిన్ననాటి స్నేహితున్ని మర్చిపోకుండా కలకాలం గుర్తుంచుకునేందుకు అతని పేరుతో ప్రతియేటా ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని వారి మిత్ర బంధాన్ని అభినందించారు. అలాగే క్రీడలు అనేవి యువతలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీసి వారి ప్రతిభను ప్రపంచ నలుమూలలు చాటిచెప్పడానికి దోహదపడతాయని తెలిపారు. గురువారం జరిగిన మొదటి మ్యాచ్‌లో దుర్గా ఎలెవన్ శ్రీధర జట్టుపై సతీష్ ఎలెవన్ లక్ష్మీపురం జట్టు ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది.




మధ్యాహ్నం జరిగిన రెండో మ్యాచ్‌లో యూసుఫ్ ఎలెవన్ బూర్గంపహాడ్ జట్టుపై నవీన్‌బాబు ఆర్మీ మణుగూరు విజయం సాధించింది. మూడోవ మ్యాచ్‌లో మొరంపల్లి బంజర జట్టుపై లైన్స్ ఎలేవన్ పాల్వంచ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు, ఉప సర్పంచ్ సాయిప్రత్యూష, సొసైటీ డైరెక్టర్ బొల్లు రవి, టిఎన్‌టియుసీ ప్రధాన కార్యదర్శి రామకోటిరెడ్డి, హైస్కూల్ హెడ్మాస్టర్ జాన్సన్, సీనియర్ పాత్రికేయులు పరివర్తన సేవా సమితి అధ్యక్షులు నాగిరెడ్డి, నవీన్‌బాబు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సోహెట్ పాషా, గోనెల సర్వేశ్వరరావు, భజన సతీష్, గోనెల నాని, అబ్దుల్‌సలీం, సాదధి, సత్తిపండు, మంద ప్రసాద్, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# 18న ఖమ్మానికి ప్రతి పల్లె నుంచి సభకు భారీగా తరలిరావాలి





## దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకపాత్ర పోషణ

ఎర్రుపాలెం, జనవరి 12, (ప్రభాతవార్త) :

ఎర్రుపాలెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో జరిగిన సన్నా.హక సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరురి రమేష్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావులు పాల్గొననున్నారు. ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ సభను విజయవంతం చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరురి రమేష్, ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావులు గురువారం పేర్కొన్నారు. నాడు ఎర్రుపాలెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. కేంద్రంలోతో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, రైతు వ్యతిరేక విధానాలను ఎదురుకుంటూ కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి తద్వారా దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించనున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తర్వాత మొదటి బహిరంగ సభ ఖమ్మం జిల్లాలో జరుగుతోందని ఈ సభకు ఎర్రుపాలెం మండలంలోని ప్రతి పల్లె నుండి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అదికారంలోకి రానున్నదని మధిర అసెంబ్లీకి కూడా రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధజంచనున్నారని స్పష్టం చేశారు. అభివృద్ధి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మద్దతుగా ప్రతి ఒక్కరూ ఈ నెల 18న ఖమ్మంలో జరిగే సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చాలా రామకృష్ణ, సెంపీపీ దేవరకొండ శిరీష, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంపి సాంబశివరావు, వైస్ ఎంపీపీ రామకోటయ్య, సర్పంచ్ సంఘం మొగిలి అప్పారావు, ఎంపీటీసీలు షేక్ మస్తాన్‌వలి, సక్కుర్తి కిషోర్, మండల యువజన అధ్యక్షులు కొండపాటి సాంబశివరావు, సర్పంచ్ పురుషోత్తమరాజు, శ్రీకాంత్‌రెడ్డి, శీలం ఉమామహేశ్వరి, ఏఎన్ఎన్ శ్రీనివాస్‌రెడ్డి, అంకశాల శ్రీనివాసరావు, నాగిరెడ్డి వెంకయ్య, కొల్లు శ్రీనివాస్‌రావు, హరి సాంబశివరావు, కత్తి మోహన్‌రావు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## సంక్రాంతి పండుగలో ముగ్గుల పోటీలు



బోనకల్, జనవరి 12, (ప్రభాతవార్త) :

సంక్రాంతి పండుగ సందర్భంగా ఆళ్లపాడు కేజీఎం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు సంక్రాంతి పండుగ సెలవులు పురస్కరించుకొని విద్యార్థులకు రేపటి నుండి పండుగ సెలవులు అయినందున గురువారం ముగ్గుల పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో మొదటి, రెండవ, మూడవ బహుమతులను ఎన్నిక చేసి కన్సలేషన్ బహుమతులను పాల్గొన్న వారందరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, ప్రధానోపాధ్యాయులు రమేష్, పీఈటీ మాధవరావు, ఉపాధ్యాయులు రమేష్, పుష్పవల్లి శ్రీదేవి, ఎస్ఎంసీ చైర్మన్ పుల్లయ్య, పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి



బోనకల్, జనవరి 12, (ప్రభాతవార్త) :

మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల్లో ఎంపీడీవో వేణుమాదవ్ గురువారం విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగ నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ఈ నెల 18న ప్రారంభమౌతుందని, మొదటి దశ గార్లపాడు, రామాపురం, గ్రామంలో నిర్వహిస్తామని ఈ కర్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు అందరూ భాగస్వామ్యంతో, నిర్వహిస్తామని ఎంపీడీవో తెలిపారు. స్వయంగా గ్రామ పంచాయితీల్లో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కలిగిస్తూ, కంటి వెలుగు కార్యక్రమం కరపత్రాలను పంచుతున్నారు. అంతే కాకుండా పంచాయితీ, ట్రాక్టర్‌కు ఆడియో సిస్టం ఏర్పాటు చేసి గ్రామంలో అన్ని బజార్లో తిప్పుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచి రకపు విత్తనాల వలన అధిక దిగుబడులు

కామేపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త):

మంచి రకపు విత్తనాలను ఎంచుకుని సాగుచేయడం వలన అధిక దిగుబడులను సాధించవచ్చునని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.కామేపల్లి మండలం పండితాపురం లో మల్లిబాబు యాదవ్ మహికో కంపెనీ వారి యశస్విని హైబ్రిడ్ రకంను 2ఎకరాలలో సాగుచేశారు.మైక్రో కంపెనీ వారు క్షేత్ర ప్రదర్శన గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ యశస్విని రకం ప్రతికూల వాతావరణంను, చీడపీడలను తట్టుకొని అధిక దిగుబడిని ఇచ్చే విధంగా ఉందని తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ ప్రదర్శనను చుట్టుపక్కల గ్రామాల రైతు సోదరులు సందర్శించారు.అదే విధంగా ఈ ప్రదర్శనలో మహికో కంపెనీ ఖమ్మం జిల్లా మేనేజర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ రైతులు మేలైన విత్తనాలు ఎంచుకోవడం వలన అధిక దిగుబడులు పొందగలుగుతారని, అలాగే పంటలో వచ్చే వివిధ చీడపీడల నివారణ గురించి సలహాలిచ్చారు.

## వివేకానందుని ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



మధిర, జనవరి 12, (ప్రభాతవార్త) :

వివేకానందుని ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి ధీరజ్‌కుమార్ గురువారం పేర్కొన్నారు. జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా మధిర బార్ అసోసియేషన్ హాల్‌లో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్జి బి ధీరజ్‌కుమార్ మాట్లాడుతూ.... వివేకానందుని స్ఫూర్తిని ఆయన ఆశయాలను ఈ తరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సమాజం పట్ల బాధ్యత వహించాలని అన్నారు. అన్ని మతాలను సమానంగా ఆదరించాలని, వారి వ్యక్తిత్వాలను పెంచుకొని సమాజం పట్ల బాధ్యతగా ఉండాలన్నారు. ఈ సందరబంగా ఆలిండియా లాయర్స్ యూనియన్ ముద్రించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పోలీసులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు మకర జ్యోతి దర్శనం

మధిర,జనవరి 12, (ప్రభాతవార్త) :

పట్టణంలోని అయ్యప్ప నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం ముందు శనివారం మకర జ్యోతి దర్శనం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శనివారం ఉదయం 5గంటలకు భోగి మంటలు, హరిదాసు కీర్తనలు శ్రీ స్వామి అయ్యప్ప వారికి ప్రత్యేక నెయ్యి అభిషేకములు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 5గంటలకు మధిర మున్సిఫ్ కోర్టు వెనుక భాగంన గల ట్రస్టీ స్వగృహం నుండి శ్రీ స్వామి ఆభరణములతో స్వామి దర్శనం, జ్యోతి దర్శనం, భక్తులందరికి బిక్ష కర్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. భక్తులు ఈ పూజా కార్యక్రమం జ్యోతి దర్శన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కోరారు.

## ఘనంగా వివేకానంద జయంతి

కామేపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త):

కామేపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పేరసాని సందీప్ అధ్యక్షతన వివేకానంద సెంటర్‌లో గురువారం వివేకానంద విగ్రహానికి పూలమాలలను ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల వెంకట్‌నారాయణ,బిజెపి రాష్ట్ర నాయకులు భాగం రంగారావు, భూక్యా శ్రీనునాయక్, జర్పుల రామారావులు నివాళ్లు అర్పించారు. దేశ విదేశాల్లో దేశ ఖ్యాతిని తీసుకెళ్ళిన ఘనత వివేకానందుడుదేనన్నారు.యువతకు ఆదర్శప్రాయుడు మంచి గుణగుణాలు కలిగిన వ్యక్తిగా వివేకానంద ఆశయాలను మరవబోమని కొనియాడారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగం రామారావు,కాపర్తి వెంకటాచారి, దీవెల రంగయ్య, దీవెల రామనర్సయ్య,సీనియర్ నాయకులు పోలూరి రామచంద్రయ్య,బానోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



మధిర, జనవరి 12, (ప్రభాతవార్త) :

మదిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన సీఎం రిలీఫన ఫండ్ చెక్కును లబ్దిదారులకు గురువారం మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర పట్టణ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తాలు అందజేశారు. చేకూరి రంగయ్య మర్లపాడు రూ. 24వేలు, అల్వాల సోమిరాజు నిధానపురం రూ. 1ల3వేలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమాటిగ నవీన్‌రెడ్డి, అద్దంకి రవికుమార్, కర్నాటి రామారావు, గుండా వీరారెడ్డి, సంపసాల రామకృష్ణ, షేక్ జహంగీర్, మాగం ప్రసాద్, మద్దెలవరం చక్రి పాల్గొన్నారు.

## బాలకృష్ణ అభిమానుల సంబురాలు



మధిర, జనవరి 12, (ప్రభాతవార్త) :

నందమూరి బాలకృష్ణ నటించిన వీర సింహారెడ్డి రిలీజ్ సందర్భంగా గురువారం ఉదయం బాలకృష్ణ అభిమానులు సందడి చేశారు. పట్టణంలోని లక్ష్మీశ్రీనివాస థియేటర్ దగ్గర కేక్ కట్ చేసి బాలయ్య అభిమానులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లూరి హరీష్‌బాబు, అరిగే శ్రీనివాసరావులు కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు.

## సంక్రాంతి మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబం

కామేపల్లి, జనవరి 12 (ప్రభాతవార్త): ముగ్గులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాశంకర్ అన్నారు. గురువారం పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొనడం చాలా ఆనందదాయకమని అన్నారు. విద్యార్థులు ఎం.విద్యాశ్రీ ప్రధమ బహుమతి, ఎ.పల్లవి 2వ బహుమతి, ఎస్‌కె ముంతాజ్ తృతీయ బహుమతిని పొందారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.సుధాకర్, ఎస్.సీతారామిరెడ్డి, వి.శోభారాణి, ఎం.రమణ, వి మణిజెన్‌కుమారి, ఎం.విజయశ్రీ, బి.హనుమంతు, టి.శంకరయ్య, బి.కవిత తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రియంక గాంధీ జన్మదిన వేడుకలు

సుజాతనగర్ ప్రభాతవార్త:



కొత్తగూడెం నియోజకవర్గం, సుజాతనగర్ మండలంలోని నూతన పోలీస్‌స్టేషన్‌లో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ.. రాబోయే 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 2018 ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన విషయం అందరికీ తెలిసిందే అని అదే విధంగా 2023 సంవత్సరం ఎన్నికల్లో కొత్తగూడెం స్థానాన్ని గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పర్యటన చేస్తున్నారని తమను అరెస్ట్ చేయడం దారుణమని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా జిల్లా పర్యటనకు వచ్చి మళ్ళీ ఉత్తుత్తి హామీలు ఇచ్చి వెళ్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బాలశౌరి, సుజాతనగర్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అబీద్, కొత్తగూడెం అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ బానోత్ కోటేష్‌నాయక్, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామలక్ష్మణ్, యువజన కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ తేజావత్ శ్రీనివాస్, మైనార్టీ మండల ఉపాధ్యక్షులు సైపుద్దీన్, యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్, జానకిరామ్, తేజావత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జరిగే కేసిఆర్ బహిరంగ సభను జయప్రదం చేయండి

జూలూరుపాడు ప్రభాతవార్త:

జూలూరుపాడు మండలంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు ఏన్కూరు మండలం, జూలూరుపాడు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావుడియా రాములునాయక్, బహిరంగ సభ వైరా నియోజకవర్గ ఇన్చార్జి ఆదోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, రాష్ట్ర వైశ్య సంస్థల మౌలిక సదుపాయాల సంస్థల చైర్మన్ శ్రీధర్‌రెడ్డి విచ్చేశారు. కావున జూలూరుపాడు మండల బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈనెల 18వ తేదీన ఖమ్మం జిలాలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొనే భారీ బహిరంగ సభను విజయవంతం చేసే విధంగా పెద్ద ఎత్తున జూలూరుపాడు మండలం, ఏన్కూరు మండలం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఏన్కూరు మండల జిల్లా నాయకులు, చైర్మన్లు, అధ్యక్షులు, సర్పంచులు, జడ్పిటిసి, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, అనుబంధ శాఖ నాయకులు, గ్రామ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిళ్ళ వితరణ

పాల్వంచ, ప్రభాతవార్త :

పాల్వంచ మండల సీతారాంపట్నం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని ముగ్గురు పూర్వ విద్యార్థినిలు ప్రతి రోజు సీతారాం పట్నం గ్రామం నుండి మూడు కిలోమీటర్లు నడిచి పాల్వంచలోని గర్ల్స్ హై స్కూల్‌కు చాలా ఇబ్బంది పడుతూ వెళుతూ ఉండడంతో సీతారాంపట్నం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి తానా ఫౌండేషన్ వారిని సంప్రదించగా తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాళ్ళూరి జై, సామినేని రవిల ఆర్థిక సహకారంతో మూడు సైకిళ్లను ఉచితంగా అందించారు. ఈ సైకిళ్లను గురువారం సీతారాంపట్నం ప్రభుత్వ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్మూర్తి, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ప్రకాష్, కాంప్లెక్స్ హెచ్ఎం రాజమౌళి, ఉపాధ్యాయులు రాజశేఖర్, పాఠశాల హెచ్ఎం



సుధాశ్రీ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో తానా లోకల్ ప్రతినిధి ఉపాధ్యాయుడు తుక్కాని శ్రీనివాస్ మాట్లాడుతూ .. తానా ఫౌండేషన్ వారికి, జే.తాళ్ళూరి, సామినేని రమేష్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్మూర్తి, మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ప్రకాశ్, బొల్లోరుగూడెం కాంప్లెక్స్ హెచ్ఎం రాజమౌళి, ఆర్‌పీ రాజశేఖర్, పాఠశాల హెచ్ఎం సుధా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సమావేశానికి రజాక్ ఆధ్వర్యంలో తరలివెళ్ళిన టీబీజీకేఎస్ శ్రేణులు

కొత్తగూడెం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 12వ తేదీ గురువారం రోజు వస్తున్న సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఆదేశానుసారం టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డీ.రజాక్ ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, డీఎల్ఆర్ కార్మికులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో తరలి వెళ్ళారు. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి ప్రజలందరికి అందుబాటులో దూరంగా ఉండేలా, ప్రభుత్వ సేవలు అందేలా తెలంగాణ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు చేసి, అందులో భాగంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా నూతన కలెక్టరేట్



భవన సముదాయం ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా ప్రారంభిస్తున్న సందర్భంగా అత్యధిక సంఖ్యలో కొత్తగూడెం ఏరియా టీబీజీకే శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, డీఎల్ఆర్ కార్మికులు, సింగరేణి ఉద్యోగులు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో 11మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, రీజనల్ క్రటరి కూసన వీరభద్రం, సెంట్రల్ కమిటీ మెంబర్స్ గూండ రాయలింగు, విప్లవ రెడ్డి, జల్లి కిరణ్, సూరిబాబు, మోహన్‌రెడ్డి, ట్రెజరర్ గోపు కుమారస్వామి, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, ఎస్కే గౌస్, కే.నట్రాజ్, సుద్దాల నరసింగం, డీ.శేఖర్‌బాబు, నాయకులు సకినాల సమ్మయ్య, నిమ్మల రాజు, చిరంజీవి, పల్లాల రాజేశం, డి.శంకర్‌బాబు, ఎం.కొమురయ్య, శ్యాంబాబు, గుబ్బల భాస్కర్, రాజశేఖర్, కే.కుమార్, రాజేష్, హనోక్ రాజు, చంద్రమోహన్, వేజ్ల శ్రీనివాస్, జనార్ధనరావు, కవిరాజు, వినయ్, ఈశ్వర్, శంకర్, ఆంజనేయులు, రహమాన్, చిన్ని, పాషా, శివ, మోతి, దాన్ శ్రీను, రఫీ, వెంకన్న, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని అప్పుడే దేశం మరింత పురోభివృద్ధి సాధిస్తుందని సురక్ష హాస్పిటల్ గైనకాలజిస్ట్ ఎస్.శ్రీకాంతి, వికాస తరంగిణి జీయర్ మఠం బాధ్యులు పి.కమల రాజశేఖర్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా 4వ వార్డు గొల్ల బజారులో ఐద్వా, వార్డు అభివృద్ధికి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బందారు తులసి స్మారక ముగ్గుల పోటీలు జరిగాయి. ముగ్గుల పోటీలలో పాల్గొని ముగ్గులు వేసిన మహిళలను విజేతలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో బందారు శరత్‌బాబు, టి.రాము తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా



ఎస్డీ సల్మా వ్యవహరించారు. మొత్తం 60 మంది మహిళలు పాల్గొన్నారు. మొదటి బహుమతి ఏ.హేమలత, రెండవ బహుమతి డి.సుధా, మూడవ బహుమతి ఎం.మేఘన గెలుచుకున్నారు. ప్రత్యేక బహుమతులు నవ్య, పి.మంజుల గెలుచుకున్నారు. మరొక పదిమంది కన్సోలేషన్ ప్రైజులు గెలుచుకున్నారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ ముగ్గుల పోటీకి న్యాయ నిర్ణేతలుగా అపర్ణ, ఏ.వినీల, ఆశాలత, విద్యాలత, కళ్యాణి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు డి.లక్ష్మి, ఎన్.లీలావతి, రమణ, రాధా, ఏజే గౌతమి, వార్డు మహిళలు బి.సరస్వతి, జి.పద్మావతి, సిహెచ్ విశాలాక్షి, కే.స్వరూప, పి.సునీత, జి.రాధిక, వి.చంద్రలేఖ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సమావేశానికి తరలిన చుంచుపల్లి బిఆర్ఎస్ పార్టీ నేతలు

చుంచుపల్లి, ప్రభాతవార్త :

నూతనంగా కలెక్టర్ ఆఫీస్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న బిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర్ రావు ఆదేశాల మేరకు పెనగడప రుద్రంపూర్, మాయబజార్ గౌతమ్‌పూర్, ధన్‌బాద్ బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ చుంచుపల్లి మండల అధ్యక్షులు ఉమర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ నిమ్మల సాగర్, బిఆర్ఎస్ జిల్లా



నాయకులు రాసపల్లి రాజేంద్రప్రసాద్, అజీజ్ ఖాన్, బిచ్చన్న, పార్టీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన నేపథ్యంలో ముందస్తు అరెస్టులు

***ములకలపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:***

ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు గురువారం ముందస్తు అరెస్టులు చేశారు. ప్రజాసమస్యలపై పోరాడుతున్న నాయకులను ఇలా ప్రభుత్వం పోలీసులతో అరెస్టు చేయించడం తగదని నాయకులు మండిపడ్డారు. అరెస్టు అయిన వారిలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, పాల్వంచ, కొత్తగూడెం అధ్యక్షులు నూకల రంగారావు, బొమ్మిడి మల్లికార్జున్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చావా వీరయ్యచౌదరి, పాల్వంచ పట్టణ అధ్యక్షులు చారి, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు, చుంచుపల్లి బీసీ సెల్ మండల అధ్యక్షుడు సిరంగి శ్రీనివాస్, కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏలూరి రాజేష్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు మురళి, వెంకటేశ్వరరావు,



వెంకన్నగౌడ్, చంద్రగిరి, సత్యనారాయణ, సారంగపాణి, కుమార్, శ్రీనివాస్, మహిళా పట్టణ అధ్యక్షురాలు వాలి, జరీనా తదితరులు ఉన్నారు.

**పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు**

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో గురువారం సోనియాగాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్తడే కేక్‌ను కట్‌చేసి అక్కడున్న నాయకులకు అందజేశారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు పిరికిపంద చర్య

### -టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తెల్లం నరేష్

***దుమ్ముగూడెం, ప్రభాతవార్త :***



ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టు చేయడం పిరికిపంద చర్యగా భావిస్తున్నట్లు టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తెల్లం నరేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ జిల్లా ప్రజలకు గతంలో బూటకపు హామీలు ఇచ్చి జిల్లా ప్రజల మంచి చెడ్డలను త్రుంగలోకి తొక్కారని, బిఆర్ఎస్ పేరుతో మళ్ళీ జిల్లా ప్రజలను మరో సారి నమ్మపలికి అబద్ధపు హామీలు ఇవ్వడానికి కేసిఆర్ పర్యటన సాగుతుందని ఆయన ఎద్దేవా చేశారు. కేసిఆర్ స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకే తప్ప జిల్లా సమస్యలపై జిల్లా ప్రజలకు ఒరిగేదేమీ లేదని అరచేతిలో వైకుంఠాన్ని చూపిస్తూ మాటల గారడి చేస్తూ కాలయాపన చేయడమే తప్ప ముఖ్యమంత్రి కేసిఆర్ భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చేసిందేమీలేదని ఆయన విమర్శించారు. జిల్లా అభివృద్ధికి నిధులు, పోడు భూములకు పట్టాల సమస్య, భద్రాచలం రామాల అబివృద్ధి గురించి గోదావరి వరద విపత్తుకు శాశ్వత పరిష్కారంగా ఇస్తామన్న రూ.1000 కోట్లు ఎటువెళ్ళయో అధికార పార్టీ నాయకులు చెప్పాలని ఆయన విమర్శించారు. దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి చెందాలంటే అది ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని తెల్లం నరేష్ అన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

***దుమ్ముగూడెం, ప్రభాతవార్త :***

మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామంలో ఎంపీటీసీ నిధుల నుండి సుమారు రూ.2.75లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ఎంపీటీసీ తునికి సీత గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఆర్ అండ్ బీ రోడ్డు అంగన్‌వాడీ సెంటర్ నుండి మడకం వీరాస్వామి ఇంటి వరకు 80 మీటర్ల పొడువునా ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి అయితే ఆ గుంపు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తునికా కామేశ్వరావు, ఉపసర్పంచ్ దండుగుల లక్ష్మణ్, వార్డు సభ్యుడు కాక తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీనగరం గ్రామంలో న్యాయసలహా కార్యాలయం ప్రారంభం

***దుమ్ముగూడెం, ప్రభాతవార్త :***



మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ప్రముఖ న్యాయవాది కొత్త మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కేంద్రంలో భూవివాదాలు, కుటుంబ తగాదాలు, సివిల్ క్రిమినల్ కేసుల పరిష్కారం కోసం సలహాలు ఇవ్వనున్నట్లు ప్రతినిత్యం కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండనున్నట్లు లాయర్ కొత్తమల్లేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రేవూరి జయరాజ్, అడ్వకేట్ బండారు అరుణ్‌చంద్, పేరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నేషనల్ యూత్ ఫెస్టివల్

***దుమ్ముగూడెం, ప్రభాతవార్త :***




దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నేషనల్ యూత్ ఫెస్టివల్‌ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపల్ వై.మల్లికార్జునరావు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుని స్వామి వివేకనంద జీవితచరిత్రను విద్యార్థులకు వివరించారు. ఎన్ఎస్ఎస్ పీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, పాటలు, డిబెట్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానాన్ని చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షునిగా గాదెగోని నియామకం

***ములకలపల్లి, జనవరి 12 ప్రభాతవార్త :***



బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షునిగా గాదెగోని వెంకటేష్ గౌడ్‌ను నియమిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డిమళ్ల వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గాదెగోని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడతానని, విద్యార్థులకు ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు కృషిచేస్తానని, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించినందుకు సంఘం జాతీయ అధ్యక్షులు కృష్ణయ్య, రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు ఎర్రా సత్యనారాయణ, రెడ్డిమళ్ల వెంకటేశ్వరరావులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం -టిపిటిఎఫ్

***ఆళ్లపల్లి ప్రభాతవార్త:***




ఆశ్రమ పాఠశాల మర్కోడులో జరిగిన టిపిటిఎఫ్ మండల కమిటీ సమావేశమునకు టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు జె.ప్రేమ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగూడెం పర్యటన సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.రాజు, జి.హరిలాల్‌ను ముందస్తుగానే పోలీసులు అదుపులోకి తీసుకుని నిర్బంధించడం అప్రజాస్వామికం అని టిపటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు తీవ్రంగా ఖండించారు. ఉపాధ్యాయ సంక్షేమం, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కొరకు, సమాజ శ్రేయస్సు కొరకు నిరంతరం పాటు పడుతున్న తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ పెడరేషన్(టిపిటిఎఫ్) జిల్లా నాయకుల అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని తెలియజేస్తున్నాం అని, టిపిటిఎఫ్ జిల్లా నాయకులను బేషరతుగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బుచ్చి రాములు, యర్రయ్య, నాగేశ్వరరావు, వెంకన్న, టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి చాట్ల శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, వసంతరావు, అశోక్, కొమరం వసంతరావు, కొమరం రాంబాబు, వేల్పు రాంబాబు, కె.లక్ష్మీనారాయణ, బాలు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం -బీజేపీ

***భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :***

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ సందర్భంగా ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని భారతీయ జనతా పార్టీ భద్రాచల మండల కమిటీ అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు అన్నారు. కేసిఆర్ పర్యటన సందర్భంగా గురువారం బిజేపీ నాయకులను పోలీసులతో అరెస్టు చేపించడం రాష్ట్ర ప్రభుత్వ పిరికి చర్య అని అన్నారు. అరెస్టు అయిన వారిలో రామ్మోహన్‌రావుతో పాటు మండల ప్రధాన కార్యదర్శి చెల్లు బోయిన వెంకన్న, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ.కేశవ, మండల ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాసరావు, సూరత్ సుదర్శన్‌లు ఉన్నారు.



# భారత సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శం

**-మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి**

**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెంటౌన్, ప్రభాతవార్త ::
భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, భిన్నత్వంలో ఏకత్వం చాటుతున్న పండుగల ఉత్సవాలు ప్రజల మధ్య వ్యత్యాసాలను చేరిపేస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మాజీ ఎంపీటీసీలు, సీపీఐ నాయకులు దుర్గారాశి వెంకటేశ్వర్లు, దుర్గరాశి లక్ష్మీ ఆధ్వర్యంలో బాబూక్యాంపు ఏరియాలో సీపీఐ అనుబంధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో లక్ష్మీదేవీపల్లి మండలం పరిధిలోని శేషగిరినగర్‌లో ఉల్లాసంగా మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాశ్చాత్య పోకడలకు దూరంగా ఉంటూ తెలుగు సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం నేటితరం యువతీ, యువకులకు ఉందన్నారు. నైపుణ్యతను ప్రదర్శించడానికి చక్కని వేదికగా ముగ్గుల పోటీలు నిలుస్తాయని, కుటుంబాల మధ్య స్నేహబంధం పెంపొందుతుందన్నారు. మహిళా సమాజ పోకడలపై అవగాహన పెంచుకుని అందుకు అనుగుణంగా నడుచుకోవాలని, మహిళా రాక్షణ చట్టాల అమలు, ప్రభుత్వ హామీల సాధన కోసం ఉద్యమాలవైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. పాలక ప్రభుత్వాలు పదే పదే వల్లే వేస్తున్న మహిళా సాధికారత ఉపన్యాసాలకే పరిమితమవుతున్నాయని, మహిళలు ఏకమై 33 శాతం రిజర్వేషన్, సాధికారత, చట్టాల అమలు కోసం ఐక్యంగా ఉద్యమించాలని, మహిళలను ఓటు బ్యాంకుగాను చూస్తున్న పాలకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, దుర్గరాసి వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య రాష్ట్ర, జిల్లా నాయకులు మున్నాలక్ష్మికుమారి, ఏపూరి లతాదేవీ, కే.చంద్రకళ, వి.పద్మజ, కే.రత్నకుమారి, దుర్గరాసిలక్ష్మి, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, గుండు శ్రీను, నాయకులు, ప్రజాప్రతినిధులు బాధావత్ సుగుణ, కోటి, అమ్ములు, కృష్ణయ్య, రాంజీ, బాగం మహేశ్వరరావు, మద్దెల విజయలక్ష్మి, షాహెన్, పీ.ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా ..?



కొత్తగూడెం ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో తెల్లవారు జామున నుంచే 2వ పట్టణ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా అరెస్ట్‌ను ఖండిస్తూ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని, జిల్లా వ్యాప్తంగా బీఎస్పీ, బీజేపీ, కాంగ్రెస్, వామపక్షాల నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు చెప్పి జిల్లాలో పర్యటించాలని అంతేగాని ప్రశ్నించే గొంతుకాలను అప్రజాస్వామికంగా రాజ్యాంగం కల్పించిన హక్కులకు విరుద్ధంగా అరెస్ట్ చేసినంత మాత్రాన ఉద్యమాలను అడ్డుకోలేరని త్వరలో జరగబోయే ఎన్నికలలో ఈ పాలకులకు ఓటు ద్వారా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్‌సింగ్ నాయక్, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వనాధం, బీజేపీ నాయకులు బూగ్గుల రవి గౌడ్, జిత్తిక దిలీప్, కొప్పుల రమేష్, రాయుడు నాగేశ్వరావు, నరేంద్రబాబు, కొమ్ము వంశీ, గుమలపురం సత్యనారాయణ, బండారి యాదగిరి, వేణు తదితరులను 2వ పట్టణ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.





**సీఎం పర్యటన దృశ్యాలు**





# సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటం మనందరి బాధ్యత

**-డాక్టర్ సూరపనేని శ్రీకాంతి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగ శుభాకాంక్షలతో పట్టణంలోని తాతగుడి సెంటర్ ఏరియా నందు మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల సందర్భంగా తాతగుడి సెంటర్ ఏరియాలో స్థానిక మహిళలు యువతలు అధిక సంఖ్యలో పాల్గొని ముత్యాల ముగ్గులు వేసి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. బహుమతులు ప్రధానోత్సవానికి భద్రాచలం పట్టణంలోని సురక్ష హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ సూరపనేని శ్రీకాంతి విచ్చేసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంస్కృతి సాంప్రదాయాలే కాపాడటం మనందరి బాధ్యత అని అన్నారు. నేటి ఆధునిక కాలంలో ఇలాంటి పోటీలు పెట్టడం ద్వారా మానసిక ఉత్తేజాన్ని కలిగిస్తాయని, పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య డివిజన్ కార్యదర్శి మువ్వా రామలక్ష్మి, పట్టణ నాయకులు వెంటమ్మ, పద్మావతి, ప్రమీల, సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్, సిపిఐ నాయకులు బల్ల సాయికుమార్, లంకపల్లి విశ్వనాధ్, పడిసిరి శ్రీనివాస్, ఏఐవైఎఫ్ నాయకులు కొలిపాక శివ, భరణి, హారీష్, ఎస్‌కె.అబ్దుల్‌ఖాదర్, జాగు సాయి, ఆకోజు పృద్వి, ఏఐఎస్ఎఫ్ నాయకులు నానిపల్లి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మహిళా విభాగాల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



భద్రాచలం మహిళా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మహిళా కాంగ్రెస్ నాయకులు సరిత, హసీనా, వసీమాల ఆధ్వర్యంలో ఇందిరానగర్ కాలనీలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఇందిరానగర్ కాలనీ మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి ప్రతిమలతో ముగ్గులను వివిధ రకాల రంగులతో ఎంతో అందంగా వేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, ముఖ్య అతిధులుగా పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బంధం శ్రీనివాస్ గౌడ్, బలుసు నాగ సతీస్, సరేళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాడారి ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఓంపోలు దేవకి, జగ్గా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సాయినాథుడి మందిరంలో ప్రత్యేక పూజలు

**-రూ.50వేలు విరాళాలు సమర్పించిన భక్తులు**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:
జూనియర్ కాలేజీ సెంటర్లోని శ్రీ సాయిబాబా వారి మందిరంలో గురువారం పురస్కరించుకుని ఉదయం బాబా వారికి అభిషేకం జరిపారు. నూతన వస్త్రాలు అలంకరించి స్వర్ణ ఆభరణాలు ధరింప చేశారు. బచ్చు శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు గురువారం జరుగు అన్నదానమునకు రూ.18వేలు విరాళం ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తికి అందజేశారు. వీరితోపాటు ఆలయ సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. విరాళం అందించిన దాతను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందజేశారు. మరొకరు బచ్చు ప్రసాద్, సుజాత దంపతులు బాబా ఆలయంలో జరుగు అన్నదానమునకు రూ.10వేలు విరాళమును ఆలయ కోశాధికారి కుంచాల రమేష్‌కు అందించారు. దాతను శాలువాతో సత్కరించి బాబా వారి మేమోంటు అందజేశారు. త్వరలో శ్రీ సాయిబాబా వారికి చేయించనున్న స్వర్ణ రుద్రాక్షమాలకు అమెరికాలో ఉంటున్న కొప్పుల వెంకట సత్యనారాయణ, వెంకటలక్ష్మి, సత్యవతి రూ.2100 విరాళం పంపారు. మధ్యాహ్నం అన్నదానంలో 800 మంది భక్తులు బాబా వారి అన్న ప్రసాదం స్వీకరించారు.

# క్రికెట్ పోటీల విజేతలకు బహుమతి ప్రధానం



<u>*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 12, ప్రభాతవార్త :*</u>
అందరూ స్దానిక 23వ డివిజన్ శాంతినగర్ కాలేజి ఎదురుగా ఎంఎన్‌సి ఫంక్షన్‌హాల్‌లో సంక్రాంతి పండుగ సందర్బంగా ముగ్గుల పోటీ, మోహందీ, క్రికెట్ పోటీల విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని విజేతలకు బహుమతులను అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ముగ్గుల పోటీ కార్యక్రమంలో ఈ సంవత్సరం వినూత్నంగా ముస్లిమ్స్ మహిళకు మెహిందీ పోటీలు యువతకు క్రికెట్ పోటీలను సంక్రాంతి పండగ సందర్బంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో మహిళలు, పిల్లలు అందరు పాల్గొన్నందుకు చాలా సంతోషకరం. ముగ్గులు వేయడం రాబోయే తరానికి అందించాలని, సంస్కృతి సాంప్రదాయాల అంతగరించిపోకుండా పండుగలలో ప్రకృతితో మమేకమైన పండుగలలో బతుకమ్మ, అదే తరహాలో సంక్రాంతి పండుగను మహిలలు చాలా చక్కగా ఆనందంగా గడుపుకునే పండుగ ఒకటేనన్నారు. పోటీలో పాల్గొన్న వారికి విజేతలకి ముందుగ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గులపోటీ, మెహందీ పోటీల విజేతలకు మొదటి బహుమతి వెండి గిన్నెలను మేయర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో స్దానిక కార్పొరేటర్ ఎస్‌కె మక్బూల్, వన్ టౌన్ మహిళా కన్వీనర్ రమాదేవి, డివిజన్ అధ్యక్షుడు ఇలియాన్ పాషా, జ్యోతి, శేఖర్, అజ్జు, జమాల్, జయప్రకాష్, మున్సిఫ్, మున్న పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలి


**-రైస్‌మిల్లర్లు చేస్తున్న దోపిడీని అరికట్టాలి**

**-తెలంగాణ రైతు సంఘం డిమాండ్**



<u>*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*</u>
మండల పరిధిలోని మారాయిగూడెం గ్రామంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా సేకరించిన ధాన్యం మిల్లు వద్దకు తీసుకువెళ్ళగా లారీ లోడ్ ధాన్యంలో సుమారు 64 బస్తాలు కోత విధించడాన్ని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ ఖండించారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మారాయిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. అక్కడ రైతులతో మాట్లాడిన అనంతరం రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ .. డిశంబర్ 25వ తేదీన మారాయిగూడెం కొనుగోలు కేంద్రం నుండి 859 బస్తాల ధాన్యంతో వెంకటసాయి రైస్‌మిల్లుకు పంపించగా అక్కడికి వెళ్ళిన తరువాత ధాన్యం బాగోలేదని, ధాన్యం పాయ వచ్చిందని లారీని పెండింగ్‌లో పెట్టి లారీ లోడ్‌ను వెనక్కి తీసుకువెళ్ళాల్సిందిగా రైతులను మిల్లర్లు ఆందోళనకు గురిచేశారని, రైతులను బెదిరించి 64 బస్తాల ధాన్యాన్ని తరుగు క్రింద రైతులను ఒప్పించి 795 బస్తాల కొత్త ట్రాక్ షీట్‌ను ఉంచారని, మిల్లర్లు ఇంత మోసానికి పాల్పడుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని యలమంచి వంశీకృష్ణ ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంకు ఒడ్లను తీసుకువచ్చి ఆరబెట్టి రెండు సార్లు తూర్పారబోసి చేసిన వడ్లను సేకరించిన అధికారులు మిల్లర్లకు పంపగా మిల్లర్లు కొర్రిలు పెడుతూ రైతులను ఆర్ధికంగా నష్టపరుస్తున్నారని, రైతులకు సాకులు చెప్పి కోతలు విధించడం అన్యాయమని ఆయన ఆరోపించారు. సుమారు 25 క్వింటాల ధాన్యం ఒక్క లారీ లోడ్‌లో కోత విధిస్తే మిగతా లారీల్లో ఇంకెంత నష్టపోవాల్సి వస్తుందని, ఇదంతా మిల్లర్లు, అధికారులు కలిసి చేస్తున్న నాటకాలని ఈ నాటకాలకు తెర దించెంతవరకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమించి రైతులకు న్యాయం జరిగేంతవరకు ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. సంబంధిత విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బొల్లి సత్యనారాయణ, మారాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ టి.తిరుపతిరావు, రైతులు అర్జున్, సంతోష్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



<u>*భద్రాచలం ప్రభాతవార్త:*</u>
భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. షికాగో స్వామి వివేకానంద ప్రసంగం యావత్ ప్రపంచాన్ని ఆకర్షించగలిగినది యువత దేశానికి వెన్నుముకాన్ని యువత మేలుకుంటే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. స్థానిక మారుతి కాలేజీలోనే స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మునిశెట్టి రామ్మోహన్‌రావు, గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, సూరత్ సుదర్శన్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ.కేశవ, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జయరాజు, మండల కార్యదర్శి శ్రీనివాస్, అప్పారావు, గోపి, సీనియర్ నాయకులు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు అల్లాడి వెంకటసుబ్బయ్య, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మొక్కెర కోటేశ్వరి, ఉపాధ్యక్షులు ఎస్‌ఎల్‌ఎన్ శర్మ పాల్గొన్నారు.




## రెజోనెన్స్ ఎస్‌విఎంలో సంక్రాంతి సంబరాలు

<u>*ఖమ్మం విద్యా విభాగం ప్రభాతవార్త :*</u>




స్థానిక శ్రీనివాస్ నగర్‌లోని రెజోనెన్స్ ఎస్‌వీఎం పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దస్తులు ధరించి కళాశాలకు హాజరైనారు. భోగిపండ్లు పోయడం, భోగి మంటలతో, బొమ్మల కొలవులు ముగ్గుల వేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహించి ఆట పాటలతో ఎంతో ఆనందంగా సంక్రాంతి పండుగను నిర్వహించుకున్నారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల నాగేంద్ర కుమార్, నీలిమ నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.



## తెలంగాణ నారాయణలో సంక్రాంతి సంబరాలు

<u>*ఖమ్మం విద్యా విభాగం ప్రభాతవార్త:*</u>



నగరంలో గల వీడివోస్ కాలనీలో తెలంగాణ నారాయణ పాఠశాలలో గురువారం సంక్రాంతి పండగను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థినీ విద్యారు ్థలు రంగుల వల్లులతో గొబ్బెమ్మలతో పాఠశాలను ఎంతో శోభమయంగా తీర్చి దిద్దారు. విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ గన్నవరపు చంద్రశేఖర్‌రావు, కొదుమూరి పవన్‌లు భోగిపండ్లు పోసి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ధీవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.






# బీజేపీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి12:*

ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన నేపథ్యంలో బీజేపీ నాయకులను ముందస్తుగా అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరశిస్తూ మణుగూరు మండల బీజేపీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా గిరిజన మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తెలంగాణలో బీజేపీ ఎదుగుదలను చూసి కేసీఆర్ వెన్నులో వనుకు పుడుతుందన్నారు. ఏజెన్సీ అభివృద్ధికి ఎలాంటి



నిధులు ఇవ్వకుండా ఇప్పటివరకు చేసిన అభివృద్ధి ఏమీలేదన్నారు. సభను అడ్డుకుంటారనే భయంతో ముందస్తు అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్నారు. రాబోయే కాలంలో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయమన్నారు. ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు మేరుగు రవీంద్రనాద్, మండల అధ్యక్షులు కుంజా రామకృష్ణ, పోలబోయిన ప్రభాకర్, కట్టా నారాయణమూర్తి, బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 12:*

పినపాక నియోజకవర్గం మాదిగ ఐక్యవేదిక, మాదిగ ఉద్యోగుల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ కొత్తటూడెం రిజీయన్ ఇంచార్జీ కాజీపేట కృష్ణ, మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ శనిగారపు కుమారస్వామి, ఏరియా కార్యిదర్శి ఈదునూరి రాజేష్, చీఫ్ ఆర్గనైజర్‌గా



పి.గంగాధర్‌లను ఇటీవల నూతనంగా నియమించడంతో ఘనంగా సన్మానించారు. పినపాక నియోజకవర్గం మాదిగ ఐక్యవేదిక అధ్యక్షులు రావులపల్లి రాంమూర్తి, ప్రధాన కార్యదర్శి గద్దల నాగేశ్వరరావు, కొత్తగూడెం మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ ప్రతినిధి గోడ రమేష్, బోయెల్ల వెంకటేశ్వర్లు, నల్లగట్ల రఘు, బోయళ్ల రమణయ్య, కృష్ణ, కలగూర శంకర్, సిద్దల తిరుమలరావు, నైనారపు నాగేశ్వరరావు, నాగరాజు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబురాలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 12:*



మణుగూరు మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తుగా గురువారం సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. మణుగూరు ఎక్స్‌లెంట్ స్టార్ హైస్కూల్, ఆరుణోదయ విద్యాలయంలో విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి రంగు రంగుల రంగవల్లులు వేసి అందగా తీర్చిదిద్దారు. అందరూ కలిసి గాలి పటాలు ఎగురవేశారు. ఆటాపాటలతో ఆలరించారు. ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఖాదర్, ఆరునోదయ విద్యాలయం కరస్పాండెంట్ మాదసు ఆరవింద్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌లో సత్తాచాటిన ఎక్స్‌లెంట్

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 12:*



ఈ నెల 9 నుంచి 11వరకు నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌లో మణుగూరు ఎక్స్‌లెంట్ విద్యార్థి ఎండీ.రయ్యాన్‌రజీబ్ తన సత్తాచాటి రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి సాధించాడు. ట్రాన్‌సిస్టర్ అండ్ ఇన్నోవేషన్ విభాగంలో ఆటోలైన్ మెకానిజమ్ ఆటో కల్వర్ట్ ప్రాజెక్టుకు బహుమతి లభించింది. ఈ బహుమతిని ఎన్విరాన్‌మెంట్ అండ్ సైన్స్ టెక్నాలజీ మంత్రి ఇంద్రాకరణ్‌రెడ్డి, నిర్మల్ జిల్లా కలెక్టర్ ముశ్రఫ్ షారూక్ చేతుల మీదుగా బహుమతి అందజేసినట్లు ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల చైర్మన్ ఎండీ.యూసఫ్‌షరీఫ్, డైరెక్టర్లు ఖాదర్, యాకూబ్‌షరీఫ్, ఖాన్‌లు గురువారం తెలిపారు. ప్రత్యేకంగా విద్యార్థిని అభినందించారు ఉపాధ్యాయులు సురేష్, వెంకట్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థికసాయం

*అశ్వాపురం,జనవరి 12,ప్రభాతవార్త.*



మండలంలో ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన మరియు మెదడు వ్యాధితో బాధపడుతున్న రెండు కుటుంబాలకు గురువారం గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ 25వేల రూపాయల ఆర్థికసాయం అందించింది.మల్లెలమడుగు గ్రామంలో జనవరి ఒకటవ తారీఖు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన గుంజాల కృష్ణకు 10వేల రూపాయల నగదు మరియు మెదడు వ్యాధితో చికిత్స పొందుతున్న చింతిర్యాల క్రాస్‌రోడ్డుకు చెందిన రాదారపు విజయ్‌కు 15వేల రూపాయలు నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కె సోమయ్య,ఇ నారాయణరాజు,వెంకటప్పయ్య పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు దుర్మార్గం

*అశ్వాపురం,జనవరి 12,ప్రభాతవార్త.*



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల నాయకులను ముందస్తు అరెస్టుచేయడం దుర్మార్గమని పార్టీ మండల అధ్యక్షుడు తాటిపాముల ఐలయ్య అన్నారు.భద్రాచలం అభివృద్ధికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన 100కోట్లు మంజూరు చేయలేదని,గోదావరి ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం చూపలేదని,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను బీజేపీ నాయకులు ప్రశ్నిస్తారనే ఉద్దేశ్యంతో కేసీఆర్ ముందస్తు అరెస్టుకు ఆదేశాలు జారీ చేశారని,అక్రమ అరెస్టులతో బీజేపీ ఎదుగుదలను ఆపలేరని తెలిపారు.అరెస్టు అయిన వారిలో పార్టీ మండల ఉపాధ్యక్షులు పాటి వెంకటరెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు,మండల కార్యదర్శి కోలా బాస్కర్,బండ్ల నాగేశ్వరరావు వున్నారు.

## దుప్పట్ల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 12:*

మండలంలోని పెద్దిపల్లి గ్రామంలో సింగరేణి సేవాసమితి సభ్యులు ఎస్డీ.నాసర్‌పాష ఆధ్వర్యంలో పీకేఓసీ-2 పవర్ సెక్షన్ ఉద్యోగి చిట్టూరి రవిబాబు చేతులమీదుగా గ్రామస్తులకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మడకం బాబూరావు, కోశయ్య, రాజా, తాటి శ్రీలత, మడివి భీమయ్య, మడకం చినసోమయ్య, చుక్కయ్య, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో ముగ్గులపోటీలు

*అశ్వాపురం,జనవరి 12,ప్రభాతవార్త.*



సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరై విద్యార్థినిలు వేసిన ముగ్గులకు రంగులు దిద్ది వారిని ఉత్తేజ పరిచారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు ఎంపీపీ చేతులమీదుగా బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో ఎంపీపీని శాలువాతో ఘనంగా సన్మానించారు. సిబ్బంది ఉషశ్రీ, కవిత, కుసుమ, గీత, ఫాతిమా, పల్లవి, జ్యోతి, అనూష, రుధా పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జన్మదినోత్సవ వేడుకలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

చర్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం బిజెపి నాయకులు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా భద్రాచలం అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద భారతీయ అధ్యాత్మికతను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త అని, ఆయన సూక్తులు ఆచరించని వారు ఉండరని, మహాత్మా గాంధీ లాంటి ఎంతో మంది వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకున్నారని, ఆయన జన్మదినోత్సవంను యువజన దినోత్సవంగా జరుపుకోవడం యువత అదృష్టం అని ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నక్కా కన్నారావు, ప్రధాన కార్యదర్శి పుగాకు పూర్ణచందు, సీనియర్ నాయకులు సాధం లోకనాథం, పగడాల శ్రీధర్, రాచకొండ అనిల్‌కుమార్, ఎడవల్లి శేషగిరి, చిడెం గోపి, ప్రసాద్‌రావు, ఇర్పా అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జేకే ఓసీలో డీడీఎంఎస్ ఎలక్ట్రికల్ పర్యటన



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే ఓసీలో గురువారం డీడీఎంఎస్ ఎలక్ట్రికల్ రాజీవ్ వర్మ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన జేకే ఓసీలోని సబ్ స్టేషన్, క్రషర్ ఏరియాను తనిఖీ చేశారు. అనంతరం ఏరియాలోని సోలార్ పవర్ ప్లాంట్‌ను తనిఖీ చేశారు. సంబంధిత అధికారులకు రక్షణతో ఎల్లప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్‌లో చేపడుతున్న రక్షణ పరమైన ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత ఇంజనీర్, ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్లను, ఉద్యోగులను అభినందించారు.కార్యక్రమంలో ఏరియారక్షణాధికారి పంజాల శ్రీనివాసు, ఏజీఎం (ఇఅండ్ఎం) జి.ప్రభాకరరావు, ప్రాజెక్టు అధికా రి బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు గని మేనేజర్ పూర్ణచందర్, ఇంజనీ ర్ చిన్నయ్య, డివైఎస్ఈ (ఇఅండ్ఎం) పి.పవన్‌కుమార్, ఇంజనీర్ శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ (ఎలక్ట్రికల్)ఈశ్వర్‌సింగ్, హుస్సేన్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వహణ



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఆజాది కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా సింగరేణి ఇల్లెందు ఏరియాలో గురువారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సింగరేణి యాజమాన్యం నిర్వహించే 97వ కార్యక్రమం ఇదనాల పొదుపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రేపటి సమాజానికి భవిష్యత్తు తరానికి ఉపయోగపడే విధంగా ప్రస్తుత వనరులను ఉపయోగించుకొని సుస్థిర అభివృద్ధి కోసం సమాజంలో కృషి చేస్తూ ప్రతి వ్యక్తి ముందు చూపుతో నడవాలని తెలిపారు. ప్రకృతి వనరు లని భవిష్యత్తు తరాలకు పునరుత్పత్తి చేయలేని వాటిని తక్కువలో వాడే విధంగా శాశ్వతంగా ఉండే వనరుల ద్వారా ఇందనాలు ఉపయోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీవీ నరసమ్మ, పి.సురేష్, డి.మేరి, ఎ.శ్రీనివాసరావు, బి.వీరన్న, రాజాగౌడ్ పాల్గొన్నారు.

## ఇల్లెందు ఏరియాలో బొమ్మల కొలువు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియా వైసీవోఏ మహిళా క్లబ్‌లో సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి ఆధ్వర్యంలో గురువారం బొమ్మల కొలువు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ సతీమనులు పల్లవి చంద్రశేఖర్, హరిణి సత్యనారాయణ, కొత్తగూడెం సేవా అధ్యక్షురాలు వాణి రమేష్, మణుగూరు సేవా అధ్యక్షురాలు సునీతా వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొని బొమ్మల కొలువును ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంప్రదాయబద్దంగా, సందేశాత్మకంగా బొమ్మల కొలువును ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. అంతరించి పోతున్న మన సాంప్రదాయాన్ని ముందు తరానికి తెలిపే విధంగా ఉన్నాయని అతిథులు తెలిపారు. అనంతరం మహిళలు వేసిన రంగవల్లులను సంక్రాంతి పండుగ గంగిరెద్దుల సాంప్రదాయం సెట్టింగ్, పరిశీలించి పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు ఆటపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో మహిళాక్లబ్ సెక్రెటరీ బి.హేమలత, సభ్యులు పాల్గొన్నారు.

## పుండరీకాంక్షయ్య 27వ వర్ధంతి

**దమ్మపేట, జనవరి 12 ప్రభాతవార్త**
దమ్మపేటలో చామర్తి పుండరీకాంక్షయ్య 27వ వర్ధంతిని గురువారం చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు దొడ్డా లక్ష్మీనారాయణ, కొప్పుల శ్రీనివాస్, బోగ్యం నర్సింహారావు,మణికంఠ,శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## ఎంఆర్జీ నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు





**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు పట్టణంలోని ఎంఆర్జీ నారాయణ పాఠశాలలో గురువారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రంగోలీ, లక్కీడీప్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఒంగూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి పండుగకు పాఠశాలలో వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లక్కీడీప్ విజేత కె.నిహాల్‌కు బహుమతి అందజేశారు. విద్యార్థుల రంగోలీ చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, వేణు, పలువురు ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజీలో సంక్రాంతి సంబరాలు



**సత్తుపల్లి, జనవరి 12, ప్రభాతవార్త:**
మండల పరిధిలో బి. గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి పండుగ సంబరాలను విద్యార్థినీ, విద్యార్థులు అధ్యాపకుల మధ్య అత్యంత వైభవంగ జరుపుకున్నారు. ప్రతి ఏడాది జనవరి మాసంలో 3రోజుల పాటు జరుపుకునే హిందువుల పండుగలలో సంక్రాంతి పండుగ ఒకటి అని కళాశాల ప్రిన్సిపల్ డా. ఊటుకూరి శేషారత్న కుమారి సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. మొదటి రోజు బోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ పండుగతో ముగుస్తుందని, ఈ మూడు రోజుల పాటు ఇళ్ళల్లో పిల్లలు, పెద్దలు సంతోషంగా పిండి వంటలు చేసి, నూతన వస్త్రాలు ధరించి సంప్రాదాయ బద్దంగా ఈ పండుగ జరుపుకుంటారని ఆమె అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఖమ్మంలోగల సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన పోటీలలో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న సూర్యనారాయణ చిత్ర లేఖనం, వకృత్వ పోటీలలో పాల్గొని ప్రథమ స్థానంలో బహుమతి గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం సుమలత, కె.స్వాతి, ఎన్. జ్యోతి, బి. సుష్మ, శ్రీదేవి, వాసవి, శైలజ లతో పాటు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ సీహెచ్. విజయ్ కుమార్,కళాశాల చీఫ్ కౌన్సిలర్ కోటగిరి వెంక జ వహర్, అన్ని బ్రాంచీల విభాగాధిపతులు, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. డిఎన్. వి. కృష్ణారెడ్డి, ఫ్యాకల్టీమెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు



**అశ్వారావుపేట రూరల్, జనవరి 12 ప్రభాతవార్త:**
సేవా భారతి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో గురువారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. స్థానిక సూర్య స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులను వేయడం జరిగింది. కాగా ఈ పోటీల్లో ప్రధమ బహుమతి రూ. 2500లు, తృతీయ బహుమతి రూ.1500లు, తృతీయ బహుమతి రూ.1000లతో పాటు మరో 10మందికి కన్సులేషన్ బహుమతులు అందజేశారు.




## రాక్షస పాలన మానుకోవాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
ప్రజా స్వామ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రాక్షస పాలన చేయడం సరైంది కాదని ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్, న్యూడెమోక్రసీ,ఉపాధ్యా సంఘ నాయకులు విమర్శించారు. భద్రాద్రి కలెక్టరేట్ ప్రారంభిస్తున్న సందర్భంగా గురువారం కాంగ్రెస్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయడం రాక్షస పాలనకు నిదర్శనమని అన్నారు. ఇప్పటికైన అక్రమ అరెస్టులు మానుకొని ప్రజాస్వామ్య పాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్‌రావు, నియోజకవర్గ నాయకులు భూక్య దళ్‌సింగ్‌నాయక్,ఉల్లోజు ఉదయ్, తెలంగాణ ప్రోగ్రెసివ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరిలాల్,వాసం భాస్కర్‌రావు, మూడు రమణ,తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పూనెం బాలకృష్ణ,న్యూడెమోక్రసి నాయకులు మధు, సారంగపాణి,ఎట్టి నరసింహారావు,ఇఫ్టూ నాయకులు కోటి లింగం, కల్తి శంకర్, ఉన్నారు.

## కేవోసిలో మెకానికల్ ఇన్‌స్పెక్టర్ల తనిఖీ



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
కోయగూడెం ఉపరితల గనిలో డిఎంఎస్ మెకానికల్ ఎస్‌జి బైసారె,డిడిఎంఎస్ దిపిల్ కుమార్ గురువారం తనిఖీ చేశారు. గని యొక్క వివరాలు ప్రాజెక్టు అధికారి ఎన్ వి ఆర్ ప్రహ్లాద్ వివరించారు. సర్వేస్ మైనర్, క్రషర్ బంకర్లను తనికి చేశారు.సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇల్లందు ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకర్, కెవోసి ప్రాజెక్టు ఇంజనీర్ సిహెచ్ శివశంకర్, మేనేజర్ సౌరబ్ సుమన్ పాల్గొన్నారు.

## రోగులకు వాసవి క్లబ్ పండ్లు పంపిణీ




**ఇల్లెందు, ప్రభాతవార్త :**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి106ఎ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉప అధ్యక్షులు, గవర్నర్ వివిన్ క్రౌన్ స్టార్ కేసీజీఎఫ్ దోసపాటి వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలను గురువారం రోగులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గౌరిశెట్టి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గంథం వరుణ్‌కుమార్, కోశాధికారి చక్రదర్‌రావు, చిదిరాల లింలగయ్య, ఎలుగూరి నగేష్, పసుమర్తి లక్ష్మణ్‌రావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం- కేసు నమోదు

**అశ్వారావుపేట రూరల్, జనవరి 12 ప్రభాతవార్త:**
స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం బాలిక అదృశ్యమైన ఘటనపై కేసు నమోదు కాబడింది. పూసంగుంపు గ్రామానికి చెందిన 16 సంవత్సరాల బాలిక ఈనెల 10వ తేదీన ఇంటి నుండి బయటకు వెళ్ళి తిరిగి రాలేదు. దీంతో పలుచోట్ల వెతికిన కుటుంబీకులు ఓ యువకునిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. పోలీస్‌లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అపార్ట్‌మెంట్లతో విద్యుత్ అంతరాయాలు

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త : అనుమతులకు మించి అపార్ట్‌మెంట్లను నిర్మించుకోవడానికి దొడ్డిదారిలో అనుమతులు ఇచ్చి స్థానిక ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు స్థానికులు బాహాటంగా విమర్శిస్తున్నారు. ధనవంతులు అపార్ట్‌మెంట్లను నిర్మించి అంతకు అంతగా అద్దెల పేరుతో అక్రమార్జన చేస్తున్నారని పలువురు విమర్శలు చేయడం వెనుక ఉన్న అభ్యంతరాలు పలువిధాలుగా ఉన్నాయి. వాస్తవంగా నిబంధనలతో కూడిన అపార్ట్‌మెంట్లను నిర్మిస్తే ఎవరికీ నష్టం లేదు. కానీ నిబంధనలకు పాతరేసి నిర్మిస్తున్న వాటితోనే గందరగోళ పరిస్థితి. త్రాగునీటి సమస్యలనుండి, విద్యుత్ సమస్యల వరకు సామాన్యులను వెంటాడుతున్నాయి. ఒక్కో అపార్ట్‌మెంట్ లో చూస్తే నలుగురు లేదా ఐదుగురు కుటుంబాలు వారు అద్దెకు ఉంటారు. వారికి కావాలసిన త్రాగునీటిని లేదా వాడకపు నీటిని అందిచండానికి పై అంతస్తుల్లో ఉన్న వాటర్ ట్యాంకులకు నీటిని సరఫరా చేయాల్సి ఉంది. అందుకుగాను బోరు ఫెసిలిటీ ఉందన్నట్లు చూపుతారు. కానీ దానిని మాత్రం వాడరు. పంచాయితీ పైపులకు ఎలాగూ వాటర్ పన్నులు చెల్లిస్తున్నాము కదా, వాటికే మినీ మోటార్ పెడితే అవే పైకి ఎక్కుతాయని వారి ఉద్దేశం, దీని వలన ప్రక్కన ఉన్న వారికి త్రాగునీటి ఎద్దడి రాక తప్పుతుందా మరి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అదే విధంగా విద్యుత్ విషయానికి వస్తే ఒక్కో కుటుంబానికి ఫ్యాన్లు, హీటర్‌లు, గీజర్‌లు, వాషింగ్ మిషన్‌లు, ఫ్రిజ్‌లు, కూలర్స్,ఏసిలు ఇలా అనేకం ఉంటాయి. వాటన్నింటికి విద్యుత్ సరఫరా కావాలంటే మాత్రం ఒకే విద్యుత్ పోల్ పైన సరఫరా ఇస్తారు. దీని వలన ఇతరులకు లోవోల్టేజ్ లేదా విద్యుత్ అంతరాయాలు తరచుగా వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అపార్ట్‌మెంట్లతో వ్యాపారాలు చేసేవారు ఇద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేసుకోలేక పోతున్నారా...? లేక అధికారులను ఆర్థికంగా ఎరచూపి లోబర్చుకుంటున్నారా...? అనేది స్థానికులకు అర్థంగానీ ప్రశ్న. దీనికి సమాధానం చెప్పేదెవరో... వేచి చూద్దాం.




## అకడమిక్ ప్యానల్‌బృందం పర్యటన



దమ్మపేట రూరల్ ,జనవరి 12 (ప్రభాతవార్త : మండల పరిధిలోని అంకంపాలెం ఆశ్రమ గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో అకడమిక్ ప్యానల్‌బృందం గురువారం పర్యటన చేసింది. దీనిలో బాగంగా వసతి గృహాలలో నిత్యం విద్యార్థుల కార్యక్రమాలను పరిశీలించారు. విద్యార్థులు తీసుకునే ఉదయం అల్పాహారం నుండి సాయంత్రం వరకు తీసుకునే ఆహార విషయాల పట్ల క్షుణ్ణంగా పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉన్న సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, మెడికల్ క్యాంప్ ఆఫీస్, షెడ్ గేమ్స్, మినరల్ వాటర్ ప్లాంట్స్, హరితాహారం వంటి పలు కార్యక్రమాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్యానల్ బృందం లీడర్ బద్రు, హెచ్‌యం వెంకటేశ్వర్లు, వార్డెన్ భవాని, ఉపాధ్యాయులు నగేష్,బీమా, రవణ, ఉన్నారు.

## మైనార్టీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

అశ్వారావుపేట రూరల్, జనవరి 12 (ప్రభాతవార్త: అశ్వారావుపేటలో గల మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో 2023 -24 విద్యా సంవత్సరానికి గాను 5,6,7,8 తరగతులలో ప్రవేశం పొందడానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ టి సంగీత పేర్కొన్నారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ ఈనెల 15 నుండి 30వ తేదీ లోపు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 7995057877, 9515165994 నెంబర్‌లకు సంప్రదించాలని కోరారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



అశ్వారావుపేట టౌన్, జనవరి 12 (ప్రభాతవార్త: పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించడం జరిగింది. స్థానిక హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి హాజరు కాగా ఆయన చేతుల మీదుగా క్యాలెండర్‌లను ఆవిష్కరించి పలువురికి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు బలోపేతంగా పనిచేస్తున్నాయని సమస్యల సాధనలో పిఆర్‌టియుది ప్రత్యేక స్థానమని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తేపురపు రాంబాబు, ప్రముఖ సాహితీవేత్త ప్రభాకరాచార్యులు, రామినేని రాంప్రసాద్, బొర్రా సత్యనారాయణ, శ్రీనివాసరావు, ఉమామహేశ్వరావు, గిరిబాబు, గణేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట, జనవరి 12 (ప్రభాతవార్త: మండల కేంద్రం దమ్మపేటలో గల సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో జరుగుతున్న సుదర్శన హోమంలో అ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పసుమర్తి వీరేశ్వరరావు, పసుమర్తి సత్యనారాయణ, దారా గోపి, దారా ప్రసాద్, పసుమర్తి రామ్, కంభంపాటి సాయి తదితరులు మెచ్చాను శాలువాలతో ఘనంగా సత్కరించారు. పలువురు భక్తులు హోమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వర్రావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, యార్లగడ్డ బాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, అబ్దుల్‌జిన్నా, పానుగంటి చిట్టిబాబు, నాగయ్య, పందూరి వీరబాబు, గాజుబోయిన ఏసు పాల్గొన్నారు.



## మండలంలో గడప గడపకు కాంగ్రెస్



అశ్వారావుపేట రూరల్, జనవరి 12 (ప్రభాతవార్త: మండల పరిధిలోని మామిళ్ళవారిగూడెం, గుమ్మడవల్లి గ్రామాల్లో గురువారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు బాణోతు దంజు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసిన అభివృద్ధి, పోడు భూములకు పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మొగళ్ళపు చెన్నకేశవరావు, పేటేటి నిర్సంహారావు, బూసి పాండురంగ, బందారు మహేష్, ప్రతాప్, రాంబాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

## వేదాంతపురంలో ఐటిడిఏ ఎఇ పర్యటన



అశ్వారావుపేట రూరల్, జనవరి 12 (ప్రభాతవార్త: మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ పంచాయతీలో ఐటిడిఏ ఎఇ బిఎస్‌వి ప్రసాద్ గురువారం పర్యటించారు. గత నెల పంచాయతీ సర్పంచ్ సోమిని శివశంకర్‌ప్రసాద్ ఐటిడిఎ భద్రాచలంలో జరిగిన ప్రజాదర్బార్‌లో పలు సమస్యలపై వినతి అందజేశారు. దీనిపై స్పందించిన పిఓ పోట్రు గౌతమ్ సమస్యలకు సంబంధించిన ఎస్టిమేషన్ వేయాలని ఆదేశించి ఐటిడిఏ ఎఇ పర్యటించి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్, జి జగదీష్, గద్దం నాగరాజు పాల్గొన్నారు.

## ఆదివాసీ సేన నాయకుల అరెస్టుకు ఖండన



అశ్వారావుపేట రూరల్, జనవరి 12 (ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ జిల్లా పర్యటన సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ సేన నాయకులను అరెస్టు చేయడాన్ని గురువారం సంఘ నాయకులు తీవ్రంగా ఖండించారు. అర్థరాత్రి ఇంటికి వచ్చి గ్రామంలో భయభ్రాంతులకు గురిచేసి రాష్ట్ర కన్వీనర్ ఊకే రవి, ఇతర నాయకులను అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో కణితి వెంకటేష్, కుర్సం బాబూ రావు, కోర్స సహదేవ్, గంగరాజు, వెంకటేశు, రామకృష్ణ, ముత్యాలరావు, శ్రీరాములు, భీముడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్‌కు అంతరాయం

దమ్మపేట, జనవరి 12 (ప్రభాతవార్త: నేడు మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని రైతులు గమనించాలని విద్యుత్‌శాఖ ఎడిఇ వెంకటేశ్వర్లు ఒ ప్రకటనలో పేర్కొన్నారు. 13వ తేదీ శుక్రవారం 132/33 కెవి బి గంగారం సబ్ స్టేషన్ వద్ద పనులు జరుగుతున్న నేపథ్యంలో దమ్మపేట, గట్టు గూడెం, నాయుడుపేట, లింగాలపల్లి, గండుగులపల్లి, నాచారం, నాగుపల్లి సబ్ స్టేషన్‌ల పరిధిలో గ్రామాలకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వివరించారు.

## కోడిపందాలు, జూదాలు నిర్వహిస్తే కఠినచర్యలు

దమ్మపేట రూరల్ ,జనవరి 12 (ప్రభాతవార్త : సంక్రాంతి పండుగ రోజులలో కోడిపందాలు, పేకాట వంటి జూదాలను ఎవరైనా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని స్థానిక పోలీస్ యస్సై కు. శ్రావణ్‌కుమార్ గురువారం హెచ్చరికలు జారీ చేశారు. రాత్రి సమయాలలో లేదా జనసంచారం ఉన్న ప్రాంతాలలో మద్యం సేవించి అదుపులేకుండా వాహనాలను నడిపినా చట్టపరమైన చర్యలు కఠినంగా తీసుకోబడతాయని అన్నారు. ముఖ్యంగా గ్రామాల శివారులలో కోడిపందాలు ,పేకాట వంటి జూదాలు కొందరు నిర్వహిస్తున్నారని సమాచారం ఉందని, ఏమాత్రం అనుమానం వచ్చినా చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. సంక్రాంతి పండుగను అందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. అదే విధంగా ఇళ్ళల్లో చోరీలు పలు చోట్ల జరుగుతున్నట్లు వార్తలు వస్తున్న క్రమంలో ఉద్యోగులు ఎవరైనా సరే తమ స్వంత గ్రామాలకు వెళ్ళేవారు , పకడ్బందీగా ఇళ్ళకు తాళాలు వేసుకొని ,విలువైన బంగారు ఆభరణాలను, నగదును తమ వెంట తీసుకొని జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలన్నారు. లేని ఎడల ఇంటి ప్రక్క వారిని కాస్తంత పరిశీలించవలసిందిగా కోరాలన్నారు.

## ఘనంగా వివేకనందుని జయంతి ఉత్సవం



అశ్వారావుపేట రూరల్, జనవరి 12 (ప్రభాతవార్త: మండల కేంద్రం అశ్వారావుపేటలోని నాలుగు రోడ్ల కూడలిలో గల స్వామి వివేకనంద విగ్రహం వద్ద గురువారం వివేకనంద వికాస కేంద్రం ఆధ్వర్యంలో, కెమిలాయిడ్స్ మేనేజర్ వేలూరి సుబ్రహ్మణ్యం నేతృత్వంలో వివేకానందుని 160వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా పలువురు వక్తలు వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు వివేకనందుడు మానవాళికి చేసిన సేవలను కొనియాడారు. హిందుమత విశిష్టతను దేశ నలుమూలల చాటిచెప్పిన మహనీయుడు వివేకనందుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాయికిషర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొక్కెరపాటి పుల్లయ్య, వికెడివి కళాశాల ప్రిన్సిపాల్ వి శేషుబాబు, తనికెళ్ళ రవి కుమార్, శ్రీనివాసరాజు, శీమకుర్తి సుబ్బారావు, కొఠారు చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ మోటర్ కేబుల్స్ అపహరణ

దమ్మపేట, జనవరి 12 (ప్రభాతవార్త: దమ్మపేట మండలంలోని నల్లకుంట గ్రామ పరిధిలో విద్యుత్ మోటర్‌లకు సంబంధించిన కేబుల్స్‌ను గుర్తు తెలియని దుండగులు అపహరించుకుపోయారు. నల్లకుంట గ్రామంలో ఏడుచోట్ల విద్యుత్ మోటర్లకు చెందిన కేబుల్‌ను కత్తిరించి అపహరించుకుపోయారని రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు.

# సమాజ సేవలో యువకులు ఆదర్శంగా నిలవాలి



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 12

నేడు యువకులు వివేకానంద స్వామి అడుగుజాడల్లో పయనిస్తూ సమాజ సేవలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం సింహాచలం అన్నారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు కళాశాలలో ముందుగా విద్యార్థుల ప్రార్థనా సమయంలో వివేకానంద చిత్రపటానికి ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది పూల మాల వేసారు. అనంతరం సినిమా హాల్ సెంటర్ వద్ద గల వివేకానంద స్వామి విగ్రహానికి 300 మంది విద్యార్థులు ర్యాలీగా వచ్చి పూలమాలలు వేసారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి లోకానికి వివేకానంద జీవితం గొప్ప స్పూర్తిదాయకమన్నారు. యువత తమలో ఉన్న టాలెంటును వెలికితీసే క్రమంలో విద్యపై సరైన దృష్టి సారించి ఉన్నత స్థానం పొందాలన్నారు. నేడు యువత చెడు వ్యసనాలకు గురికాకుండా సమాజాభివృద్ధే లక్ష్యంగా పాటుపడాలన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మోహన్, జయప్రకాష్, అధ్యాపకులు దురా ప్రసాద్, పార్థసారధి, లక్ష్మీనారాయణ, రాంబాబు, విజయేందర్, యాకయ్య, బాబూరావు, వనిత, కవిత, కిష్ణవేణి, రజని, పాషా ,సుధీర్, సతీష్ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో సమష్టి కృషితో సత్ఫలితాలు

- పారిశుద్ధ్య మెరుగు చర్యలు -తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరణ





వైరా, జనవరి12,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వాహణ విషయంలో మార్పునకు నాంది పలికారు. క్షేత్రస్థాయిలో చర్యలకు శ్రీకారం చుట్టారు. తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తున్నారు. ఇంటింటికి బుట్టలు పంపిణీ చేశారు. చెత్తను తీసుకెళుతూ సిబ్బంది 2 సంవత్సరాల నుండి కృషి చేస్తున్నారు. ఉదయం 6గంటల నుండి 7గంటల వరకు వార్డులో చెత్తను సేకరిస్తున్నారు. ప్రతి వార్డులో కౌన్సిలర్లు అవగాహన కల్పిస్తున్నారు. స్వచ్ఛతతో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయి. వైరా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో కౌన్సిలర్లు పంచిన బుట్టలతో తడి పొడి చెత్త సేకరణకు పంపిణీ చేసిన బుట్టలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు. పాలిథిన్ సంచులు, ఇతర వ్యర్థ పదార్థాలు కనిపించిన వెంటనే బుట్టలో వేస్తున్నారు. పురపాలక సంఘ వాహనాలు కొన్నిసార్లు మొరాయించిన ఇబ్బందులు వచ్చినా ఇళ్ళ ముందుకు రాగాను జనం గడపదాటి చెత్తను అందిస్తున్నారు. విస్తృతం ప్రచారంలోనే ఆయా వార్డుల కౌన్సిలర్లు విస్తృతస్థాయిలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో మార్పు కనిపిస్తుంది. ముఖ్యంగా మహిళా కౌన్సిలర్లు వార్డుల్లో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. వార్డు ప్రజల మన్ననలు పొందుతున్నారు. కొంతమంది జనాలు వ్యాపారులు కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన గాంధిచౌక్‌కు పాత బస్టాండ్ సెంటర్‌లో కౌన్సిలర్ల తనిఖీల్లో ఎక్కడి చెత్త కనిపిస్తే చర్యలు తప్పవని వారు ప్రజలకు చెబుతున్నారు. పాత సెంటర్ మధిర రోడ్డు సెంటర్‌లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. ప్రధాన వాణిజ్య ప్రాంతాలన్నీ ఇక్కడే ఏర్పాటు అయ్యాయి. దీంతో డబ్బాలు చెత్త ఇతర వ్యర్థాలను సేకరించి పురపాలక సిబ్బందికి అందజేస్తున్నారు. గతంలో పాలిథిన్ సంచులు, చెత్త చెదారంతో కాల్వల్లో నీరు పారేందుకు వీలయ్యేది కాదు. ఎక్కడి వారు అక్కడే ఇంటి ఆవరణలో ఖాళీ స్థలాల్లో ఎదుటి కాల్వల్లో చెత్తను పారేయడంతో సమస్య గతంలో ఉత్పన్నమైంది. ఖాళీ స్థలాలు గుర్తించి శుభ్రం చేస్తున్నారు. ముఖ్యంగా వానాకాలంలో వ్యర్థాలు పేరుకుపోయి వరదనీరు సునాయాసంగా పారేందుకు ఇబ్బందులు ఎదురయ్యేవి. ప్రస్తుతం నితనయం ఇంటి వద్దకే పురపాలక సిబ్బంది వచ్చి చెత్తను తీసుకెళుతున్నారు. ప్రజలకు అవగాహన కల్పించడం పట్ల సత్ఫలితాలు అందుతున్నాయని ఆయా వార్డు కౌన్సిలర్లు కూడా అవగాహన కల్పిస్తున్నారని అసిస్టెంట్ మున్సిపాల్ కమీషనర్ అనిత అన్నారు.

పారిశుద్ధ్య విషయంలో ప్రజల్లో మార్పు అవసరం: మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్

తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలి. పారిశుద్ధ్య విషయంలో ప్రజల్లో మార్పు అవసరం. ఇంట్లో ఉత్పత్తయ్యే చెత్తను తడిపొడిగా వేర్వేరుగా బుట్టలో నిల్వ చేసి పురపాలక సిబ్బంది అప్పగించాలి. ఇంటింటికి చెత్త సేకరణ విషయంలో మార్పులు తెచ్చామని, ప్రతి వార్డులో పారిశుద్ధ్య సిబ్బందిని సమన్వయం చేస్తున్నాం. మార్పులను ఆహ్వానించాల్సిన ఆవశ్యకత ఉంది. ప్రజలు పాలకవర్గం కృషితోనే స్వచ్ఛ వైరా దిశగా కృషి చేస్తున్నామని మున్సిపాల్ చైర్మన్ తెలిపారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థి దశలోని సంఘ సేవ సమాజ సేవ అలవరచుకోవాలి: డాక్టర్ మురళీకృష్ణ





వైరా, జనవరి12,ప్రభాతవార్త:

సమాజంలో విద్యార్థులు విద్యార్థి దశలోనే సంఘ సేవ, సమాజ సేవ అలవరచుకోవాలని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ సూచించారు. గురువారం లయన్స్ మాదినేని దుర్గాప్రసాద్ సునీత కుమార్తె నిఖిత పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ నిఖిత చదువులో రాణించాలని, భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడాలని అన్నారు.చదువుతో పాటు విద్యార్థులు సామాజిక సేవా దృక్పధం కలిగి ఉండాలని ఆయన సూచించారు. సేవా కార్యక్రమాల్లో సమాజ ంలో ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాల ని, అప్పుడే మనం చేస్తున్న సేవా కార్యక్రమాలు విస్తృతం చేయడానికి వీలు అవుతుందని అన్నా రు. నికిత పుట్టినరోజు పురస్కరించుకొని నిరుపేద మహిళ మునగంటి శ్రావణికి కుట్టుమిషన్ అందించారు. క్లబ్ నుండి అనేక సేవలు అందిస్తున్న మాదినేని సునీతను అభినందించారు. అనంతరం లయన్స్ సభ్యులు అందరూ నిఖితకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, సెక్రటరీ జిల్లా కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, మైక్రో క్యాబినెట్ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, గజ్జల కృష్ణమూరినత, వై.బుచ్చిరామారావు, నూకల శ్రీనివాసరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేష్, చక్రవర్తి, కాటేపల్లి రామకృష్ణ, కొల్ల రాంబాబు, నవ్యశ్రీ, సమశ్రీ హరిహరన్, లక్ష్మీప్రియ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరానికి హాజరు కావాలి

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 12

దృష్టిలోపం ఉన్న ప్రజలు రెండో విడుత కంటి వెలుగు శిబిరాలకు హాజరుకావాలని ఎంపివో రాజారావు అన్నారు మండల పరిధిలోని మాదారంలో గురువారం సర్పంచ్‌తో కలసి ఇంటింటికి తిరిగి కంటివెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపివో మాట్లాడుతూ ఈనెల 18 నుండి ఫిబ్రవరి 1 వరకు కంటివెలుగు కార్యక్రమాల్లో వైద్య పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. మాదారంలోని కమ్యూనిటీ హాల్లో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటుచేసామన్నారు. దృష్టి లోపం ఉన్న వ్యక్తులు ఇతరులు శిబిరానికి హాజరైతే కళ్లద్దాలతో పాటు మందులు కూడా పంపిణీ చేస్తారన్నారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.




## అంకితభావంతో విద్యార్థులు చదవాలి



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 12

తమ పిల్లలు సెలవులలో ఇళ్ల వద్ద విద్యను కొనసాగించేలా అంకితభావంతో చదవాలని కెజిబివి ఎస్ఓ ఝాన్సీ సౌజన్య అన్నారు కారేపల్లిలో గల కెజిబివి విద్యాలయంలో గురువారం సంక్రాంతి సెలవులకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి సంక్రాంతి సంబరాలు ఏరా ్పటుచేసారు. ఎస్ఓ మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకితభావం ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు తమ విద్యను కొనసాగించాలన్నారు. తల్లిదండ్రుల మనోభావాలకు అనుగుణంగా నడుచుకుంటూ ఉన్నత స్థానం పొందాలన్నారు సెలవులకు వెళ్లని విద్యార్థులకు సంక్రాంతి పండుగపై అవగాహన కల్పించే క్రమంలో ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు చెప్పారు పాఠశాల ఆవరణలో వేసిన ముగ్గులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎం స్వాతి, సిహెచ్ ఝాన్సీ, ఎం విజయలక్ష్మీ, అన్నపూర్ణ, కవిత, నూర్జహాన్, కృష్ణవేణి, రమ , శ్రీలత పాల్గొన్నారు



## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 12

ప్రజాసమస్యలపై పోరాడే వ్యక్తులను అక్రమంగా అరెస్టులు చేస్తే ఉద్యమాలను ఆపలేరని, ఎన్‌డి మండల కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. పేరుపల్లిలో ఎన్‌డి రాష్ట్ర నాయకులు ఆవునూరి మధును అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ నిరసను తెలిపారు తెలంగాణ అమరవీరుల ఆత్మ బలిదానాలతో సాదించుకున్న తెలంగాణ నేడు కెసిఆర్ కుటుంబపాలనలో బందీ అయిందని విమర్శించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన మధును భేషరుతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కె శ్రీనివాసరెడ్డి, వై జానకి, అలెం గురవయ్య, చంద్రయ్య, సంపత్ వెంకన్న,



సుగుణ, కోటమ్మ, స్వరూప, మంగక్క, సతీష్ పాల్గొన్నారు.

## మత్స్యకార సభ్యులకు శిక్షణ ఇచ్చిన ఏ.డి.

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 12

గాణిక్యారం పరిదిలోని గుడితండాలో నూతనంగా ఏర్పాటుచేసిన మత్స్యకార సహకార సంఘ సభ్యులకు గురువారం మత్స్యకార ఏడి ఆంజనేయ స్వామి వృత్తిపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. గుడితండా సమీపంలోగల వరవకుంట చెరువులో సభ్యుల నైపుణ్యతను తెలుసుకుఇ అనుసరించాల్సిన విదానాలను నేర్పారు. సభ్యులు మత్స్యకారులకు తప్పనిసరిగా ఈతవల వేయడం వంటివాటిపై అవగాహన కలి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాణిక్యారం సర ్పంచ్ బూక్యా

# మొండికుంట శ్రీరామాలయంలో ధనుర్మాస ఉత్సవములు

పెనుబల్లి, జనవరి 12, ప్రభాతవార్త

మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో గల శ్రీరామాలయంలో ధనుర్మాస ఉత్స వములు ఘనంగా సాగుతున్నాయి. టిటిటి ఆల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు సౌజన్యంతో శ్రీ నల్లాన్ చక్రవర్తుల సీతారామానుజల ఆధ్వర్యంలో గోదాదేవి పాడినటువంటి పాటలను పాశురాల రూపంలో భక్తులకు వివరిస్తూ, భగవంతునికి, భక్తునికి మధ్య ఉన్నటువంటి నవ విధ భక్తి మార్గములను గూర్చి ఆధ్యాత్మిక చింతనలో మానవులు ధర్మమార్గంలో నడవటం వలన



సమాజం మంచి మార్గాన్ని నిర్దేశించుకుంటుందని, భక్తులు అనునిత్యం భగవంతునికి ఏ విధంగా దగ్గరవుతారనే తాత్పర్య విషయాన్ని గోదాదేవి తన పాశురాలతో తెలియజేసిందని, దీనినే ద్రవిడ వేదముగా దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రాచూర్యం పొందినదని, తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఈ కార్యక్రమాలను ఉభయ తెలుగు రాష్ట్రాలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు నెల్లూరు వెంకటేశ ్వరరావు, కాపు హరిబాబు, దొంతినేని ప్రసాద్, దిరిశాల వెంకటేశ్వరరావు, దంతినేని వనజ, నాగలక్ష్మి, శాంతకుమారి, రత్నకుమారి, అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ముగిసిన కంటి వెలుగు సన్నాహక సమావేశం



తల్లాడ, జనవరి 12, ప్రభాతవార్త

తల్లాడ మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిపి దొడ్డా శ్రీను అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయుటకు ఆరోగ్య శాఖ ప్రతినిధులతో, జట్పీటీసీ, ఎంపిటీసి, మండల స్థాయి అధికారులతో గురువారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆరన ఎంతో ముందు చూపుతో ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకొనుటకు ముఖ్యంగా కంటికి సంబంధించిన సమస్యలు క్షేత్రస్థాయిలోనే గుర్తించి వెంటనే దానికి అనుగుణంగా వైద్యం అందించే విధంగా డాక్టర్ల బృందాలను గ్రామాల లో ఉంచుతూ ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించే అద్భుతమైన కార్యక్రమం ఈ కంటి వెలుగు కార్యక్రమం మొదటి దశలో ఎంతో విజయవంతమైందని, రెండవ దశలో కూడా విజయవంతం చేయాలని కోరారు. ప్రజలందరూ కంటివెలుగులో స్వయంగా పాల్గొనేలా ప్రజాప్రతి నిధులు, అధికారులు అవగాహన కల్పించాలని, గ్రామ స్థాయిలో సర్పంచ్‌లు బాధ్యత తీసుకొని డాక్టర్ల బృందానికి కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, సిహెచ్ఓ భాస్కర్, డాక్టర్ రత్న కిషోర్. మండల ప్రత్యేక అధికారి ఆంజనేయులు, మండల వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహన్, జట్పీటీసీ దిరిశాల ప్రమీల, పీఆర్ డిఓ ఆర్. రాంబాబు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని గోకవరం పంచాయితీలోగల కొత్త నారాయణపురం గ్రామం ఆర్ఆర్ వెంచర్స్ యూనియన్ అధ్యక్షులు ఉయ్యూరు రఘుపతిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా రియల్ ఎస్టేట్ క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కల్లూరులో రియల్ఎస్టేట్ యూనియన్ ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా రఘుపతిరెడ్డికి మా యూనియన్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కాటేపల్లి జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు అల్లిక సంతోష్ యాదవ్, టౌన్ ప్రధాన కార్యదర్శి పటాన్ జాని, టౌన్ కార్యదర్శి పాశం నరేష్, స్టీరింగ్ కమిటి సభ్యులు, కాంపాటి ప్రభుదాస్, కల్లూరు రియల్ ఎస్టేట్ కమిటి ఉపాధ్యక్షులు సరాబు వెంకటేశ్వరరావు, ఎస్‌కె. మదార్, గౌరవ అధ్యక్షులు వలసాల నాగేందర్, ప్రధాన కార్యదర్శి కాటమనేని శ్రీనివాసరావు, పోలోజు గోపాచారి, జాయింట్ సెక్రటరి నోముల వెంకటేశ్వరరావు, పాలవాయి రామారావు, కోశాధికారి బయ్యారపు నరేందర్, కార్యవర్గ సభ్యులు బి. వెంకటేశ్వరరావు, విజయరావు, ప్రభాకర్, కృష్ణ, భూక్యా శ్రీనివాసరాథోడ్, పి. రాము, జర్పుల సురేష్, భారతి పాల్గొన్నారు.

# కంటి వెలుగులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

కల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకం జనవరి 18న ప్రారంభం కానుందని ఎంపీపీ బీరవల్లి రఘు ఆధ్వర్యంలో కల్లూరు రైతు వేదిక నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బీరవల్లి రఘు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో కల్లూరు మండలాన్ని నిలపాలని ప్రజాప్రతినిధులకు, ఆరోగ్య సిబ్బందికి, పంచాయితీ సిబ్బందికి సూచించారు. కల్లూరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ వి. నవ్యకాంత్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ





పల్లెల్లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్స రాలు పై బడినవారు, కంటి సమస్యలతో బాధపడే వారికి కంటి పరీక్షలు నిర్వహించి వారికి సమస్యను బట్టి కళ్ళ అద్దాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ వార్డు మెంబర్లు కంటి వెలుగు ఆహ్వాన పత్రికలను సైతం సిబ్బంది అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్పీటిసి కట్టా అజయ్‌బాబు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పసుమర్తి రఘు, జట్పీ కోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, ఎండిఓ రవికుమార్, ఎమ్మార్వో బాబ్జి ప్రసాద్, ఎంపిఓ వీరస్వామి, డాక్టర్ లావణ్య, డాక్టర్ సాకేత్, డాక్టర్ శ్రీజన్య, డాక్టర్ శ్రీజ, హెల్త్ సూపర్‌వైజర్లు, పంచాయితీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## బాల భారతిలో వైభవంగా బొమ్మల కొలువు

తల్లాడ, జనవరి 12, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంక్రాంతి వేడుకల్లో భాగంగా గురువారం తల్లాడ బాలభారతి విద్యాలయంలో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. మన సంస్కృతీ సాంప్రదాయాల గురించి, పండుగల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్స రం ఇటువంటి కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలకు భోగి పళ్ళు పోసి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అశీర్వదించారు. చిన్నారులు బాలల గేయాలతో అలరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భోగి మంటల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో



కెఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, హెచ్ఎం షేక్ ఉస్మాన్, ఉపాధ్యాయులు హైమావతి ప్రసాద్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## "లక్ష్య" స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



పెనుబల్లి, జనవరి 12, ప్రభాతవార్త

ముందస్తు సంక్రాంతి వేడుకలను గురువారం లక్ష్య స్కూల్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొన్నారు. విద్యార్థులకు సంక్రాంతి పండుగ ఆవశ్యకత, సంస్కృతీ సంప్రదాయాల గురించి ప్రిన్సి పాల్ ఈశ్వర్ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సంక్రాంతి సంస్కృతీ సాంప్రదాయాల సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ ఈశ్వర్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవతల గుట్టలో సర్వే చేయాలి



పెనుబల్లి, జనవరి 12, ప్రభాతవార్త

మండల పరిధిలోని లింగగూడెం రెవెన్యూ పరిధిలోని దేవతల గుట్టలో 302 సర్వే నెంబర్‌లో పోపూరి కనస్ట్రక్షన్‌కు ఇచ్చిన లీజ్ భూములు కాకుండా అదనంగా అక్రమించుకుని మట్టిని, వ్యర్థాలను వేయడంపై మండల తహశీల్దార్ రమాదేవి దేవతల గుట్టలో సర్వే చేయాలని మండల సర్వేయర్‌కు ఆదేశాలిచ్చారు. ఆంధ్రా ప్రాంతానికి చెందిన గిరిజనేతరులు గుట్ట ప్రక్కన ఉన ్న ఇనాం, ఏజెన్సీ భూములను కొనుగోలు చేసి, తెలంగాణ పట్టాదార్ పాస్‌పుస్తకాలు పొంది, రైతుబంధు పొందడంపై రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టనున్నారు.

## అనాధలైన అక్కా తమ్ముడికి పోలీస్‌ల ఆర్థిక సహాయం



తల్లాడ, జనవరి 12, ప్రభాతవార్త

తల్లిదండ్రులను కోల్పోయి అనాధలైన అక్కా, తమ్ముడికి చదువుల కోసం పోలీస్‌లు గురువారం ఆర్థిక సహాయం చేసి, దాతృత్వాన్ని చాటుకున్నారు. తల్లాడ మండలం, మల్లవరం గ్రామంలో కుప్పాల వీరరాఘవయ్య రెండేళ్ళ క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. పది రోజుల క్రితం వీరరాఘవయ్య భార్య వెంకట నర్స మ్మ కూడా అనారోగ్యంతో మృతిచెందింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉండగా, వీరిలో పెద్ద కుమార్తె శ్రీలక్ష్మీకి వివాహమైంది. ప్రస్తుతం రెండో కుమార్తె కీర్తి శరణ్య ఇంటర్ ప్రథమ సంవత్స రం, కుమారుడు పవన్ కుమార్ 9వ తరగతి చదువుతున్నారు. తల్లి వెంకట నరసమ్మ పెద్దకర్మ సందర్భంగా కీర్తిశరణ్య, పవన్‌కుమార్‌లకు మల్లవరం గ్రామంలోని పోలీస్ కానిస్టేబుళ్ళు రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

# యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి: కందాళ

నేలకొండపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:
యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. క్రీడలతో పాటు యువత అన్ని రంగాలలో రాణించాలని ఆయన చెప్పారు. సంక్రాంతి పర్వదినోత్సవంను పురస్కరించుకుని గురువారం చెరువుమాధారం గ్రామం నందు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్, వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. క్రికెట్, వాలీబాల్ ఆటలను ఆయన ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అలాగే, అదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన నాగవెల్లి వెంకటరెడ్డి చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా



నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి, రాజారామ్‌పేట పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, పగిడిపర్తి శ్రీను, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, వెన్నబోయిన శ్రీను, నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, కనమర్లపూడి రాము, అనగాని నర్సింహరావు, నందిగామ కవిత, సూరేపల్లి వేణునాధం, కుక్కల సామేలు, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ లెక్చరర్‌ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నేలకొండపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:
2023 నూతన సంవత్సరం ప్రభుత్వ జూనియర్ లెక్చరర్‌ల సంఘం క్యాలెండర్‌ను గురువారం నేలకొండపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఆకళాశాల ప్రిన్స్‌పాల్ ఎస్.ఎస్.ఎన్ శాస్త్రి ఆవిష్కరించారు. అనంతరం కళాశాల నందు ప్రభుత్వ జూనియర్ లెక్చరర్‌ల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆసంఘం జిల్లా అధ్యక్షుడు సతీష్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ప్రమీల, సభ్యులు లలిత, పాటిల్ జేవి నాగేశ్వరరావు, శంకర్, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సత్యనారాయణరెడ్డి, ఆమోస్, భరత్, సూర్యప్రకాష్, రమాదేవి, తిలక్, అరుణ, హేన, ప్రమోదు, బాలకృష్ణ, రవి, శివ, నాగశ్రీ, కళ్యాణీ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



ముదిగొండ,జనవరి 12, ప్రభాతవార్త :
మండల పరిధిలోని వనంవారి కిష్టాపురం గ్రామంలో ఖమ్మం, మధిర, పాలేరు నియోజకవర్గస్థాయి (నవీన్ ప్రీమియర్ లీగ్) జ్ఞాపకార్థంగ కబడ్డీ పోటీలను ముదిగొండ మండల సొసైటీ చైర్మణ్ తుఫాకుల ఎలగొండస్వామి చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రథమ బహుమతి రూ. 10,016లు తుఫాకుల ఎలగొండ స్వామి, ద్వితీయ బహుమతి రూ. 7,016లు దమ్మాలపాటి మార్క్స్, తృతీయ బహుమతి రూ. 5,016లు నీరుకొబడ సతీష్ భారత రాష్ట్ర సమితి గ్రామ అద్యక్షుడు చతుర్ద బహుమతి రూ. 3,016లు గుంపుల వర్ధన్ ఆర్ఎంపీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు గురువారం నుంచి శనివారం వరకు జరుగుతాయిన అన్నారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ.... క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చాలా కృషి చేసిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తున్నదన్నారు. క్రీడాపోటీలు నిర్వహిస్తున్న వనంవారి కిష్ణాపురం యూత్ కి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద గ్రామ యూత్ అధ్యక్షులు గోదా నరేందర్, గోపి, చందు, భరత్, నవీన్, పవన్ పాల్గొన్నారు.

## వివేకానందునికి ఘన నివాళి

కామేపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం పొన్నెకల్‌లోని ఏకల్ అభియాన్ (సాయంత్రపు ట్యూషన్‌లో) ఆచార్య శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద చిత్రపటాని గురువారం పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వ మల్లెల వసంతరావు, వల్లభనేని అశోక్, సిలాసాగరపు నాగేశ్వరరావు, వెంకయ్య, ప్రవీణ్, పాల్గొన్నారు.

## పేద ప్రజల కోసమే కంటి వెలుగు



తిరుమలాయపాలెం,జనవరి 12, ప్రభాతవార్త :
తెలంగణ రాష్ట్రంలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కంటి వెలుగు పథకం రూపుదిద్దుకుందని ఎంపీపీ బోడ మంగీలాల్ గురువారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధరన సర్వరసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళద్దాలు, మందులు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయించడం జరుగుతుందని తెలిపారు. సీఎం కేసీఆర్ ఈ నెల 18న 2వ విడత కంటి వెలుగును అధికారకంగా ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జెడీప విజయనిర్మల, ఎంపీడీవో బానోత్ జయరాం నాయక్, వైద్యాధికారి రామారావు, వసుందర, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొననఆనరు.

## వార్త 2023 క్యాలెండర్ ఆవిష్కరణ



తిరుమలాయపాలెం, జనవరి 12, ప్రభాతవార్త :
ప్రజలను చైనత్యవంతం చేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్థూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వార్త ధినపత్రిక పని చేస్తుందని ఎంపీపీ బోడ మంగిలాల్ గురువారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్త దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ని తహశీల్దార్ పుల్ల్య, ఎంపీడీవో జయరాం, ఎంఈవో రామాచారి, వైద్యాధికారి రామారావు, ఎంపీవో రాజేశ్వరిలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎంపీపీ మంగిలాల్ మాట్లాడుతూ..... ప్రభుత్వ కార్యక్రమాలను సామాజిక అంశాలను నిరంతరం ప్రజలకు చేరవేస్తూ వార్త దినపత్రిక అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఈ సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను సమగ్ర సమాచారాన్ని అందరికంటే ముందు ప్రజలకు అందించడంలో వార్త ధినపత్రిక సఫలికృతమైందని పేర్కొన్నారు. వార్త దినపత్రికకు ప్రస్తుతం ఉన్న యాజమాన్యం పూర్వ వైభవం తీసుకొస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజేశ్వరి, సర్పంచ్ వంచర్ల అలివేలమ్మ, సత్యనారాయణరెడ్డి, ఎంపీటీ2సీలు బానోత్ బాలు, గుగులోత్ పాప, గుత్తేదారుడు సామ శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్, షేక్ సైపుద్దీన్, ఉప సర్పంచ్ సిరిగద్దె ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



ముదిగొండ,జనవరి 12, ప్రభాతవార్త :
ప్రభుత్వ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సామినేని హరిప్రసాదన, జడ్పీటీసీ పసుపులేటి దుర్గాలు గురువరం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమం గురించి ముదిగొండ మండల కేంద్రంలో ఇంటింటికి కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభుత్వం పేద ప్రజల కోసం ఈ నెల 18 నుంచి కంటి వెలుగు కార్యక్రమంలో ఉచితంగా కంటి పరీక్షలతో పాటు కళ్ళద్దాలు, మందులు ఆవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, సర్పంచ్ మందరపు లక్ష్మీ, మండల వైద్యాధికారిణి అరుణాదేవి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో సూర్యనారాయణ, ఏపీఎం వెంకటేవర్లు, కార్యదర్శి సంపత్, మందరపు ఎర్ర వెంకన్న, అంగన్వాడీ , వెలుగు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు కూలిబంధు ఇవ్వాలి



నేలకొండపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:
వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం కూలిబంధు ప్రకటించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు ఎర్ర శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం లో మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు రూ.పది లక్షలు జీవన భృతి కల్పించాలని ఆయన అన్నారు. కేంద్ర బిజేపి ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకంను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని విమర్శించారు. ఉపాధి కూలీలకు పని దినాలు పెంచాలని, గిట్టుబాటు కూలీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో కేవి రామిరెడ్డి , దుగ్గి వెంకటేశ్వర్లు, మందడపు మురళీకృష్ణ, షేక్.ఖాజా బీ, కొప్పుల సైదులు, వెంకటేశ్వర్లు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## బిఎస్‌పి ఆధ్వర్యంలో ధర్నా



నేలకొండపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:
టిప్పర్ ఢీకొని తీవ్రంగా గాయపడిన అనాసాగరంకు చెందిన బొడ్డు కిరణ్‌కు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్ పార్టీ (బిఎస్‌పి) ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు, భాదితుడి బంధువులు గురువారం నేలకొండపల్లి సమాపంలోని పవర్‌మేక్ కంపెనీకి చెందిన గ్రావెల్ గుట్ట వద్ద గల రహదారి పై బైటాయించి ధర్నా ఆంధోళన నిర్వహించారు. గాయపడిన కిరణ్‌కు న్యాయం చెయ్యాలని వారు నినాధాలు చేసారు. గ్రావెల్ గుట్ట నుంచి మట్టి తోలకాలను వారు అడ్డుకుని నిలిపివేసారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు మేలు చేసే

# దేవాలయంలా ఈ కార్యాలయం పనిచేయాలి

- భద్రాద్రి కొత్తగూడెం ప్రజా చైతన్యం ఉన్న జిల్లా
- కలెక్టరేట్, బీఆర్ఎస్ కార్యాలయాలను ప్రారంభించిన సీఎం కేసీఆర్
- సీఎం పర్యటన జరిగిందిలా



*కొత్తగూడెం, జనవరి 12 - ప్రభాతవార్త:* భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత కార్యాలయం సముదాయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గురువారం ప్రారంభోత్సవం చేశారు. హెలీక్యాప్టర్ ద్వారా మహబూబాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెంకు చేరుకున్న సీఎం కేసీఆర్ జిల్లా నేతలు, అధికారులు వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీఎం కేసీఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత కార్యాలయల సముదాయం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి నూతన కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కొబ్బరికాయ కొట్టి జిల్లా కలెక్టర్ ఛాంబర్‌ను సీఎం ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను కుర్చీలో కూర్చోబెట్టి, పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ సీఎం కేసీఆర్ గారికి దేవతాప్రతిమను అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, కవితా నాయక్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తాతా మధుసూదన్, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, రేగా కాంతారావు, రాములు నాయక్, హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, బాల్క సుమన్, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎం సెక్రటరీ స్మితా సబర్వాల్, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మీనారాయణ, పూల రవీందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, డీసీసీబీ చైర్మన్ నాగభూషనం, కలెక్టర్ అనుదీప్, ఆర్అండ్‌బీ ఈఎన్సీ గణపతిరెడ్డి, నిర్మాణ సలహాదారు సుద్దాల సుధాకర్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

**- బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం**

బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయానికి చేరుకున్న సీఎం కేసీఆర్ వేద పండితులు వేద మంత్రోచ్చారణాలతో స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని, బీఆర్ఎస్ పార్టీ జెండాను సీఎం ఆవిష్కరించారు. బీఆర్ఎస్ పార్టీ నూతన జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావును సీట్‌లో కూర్చోబెట్టి సీఎం ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.



**సీఎం కేసీఆర్ బహిరంగ సభలో సీఎం ప్రసంగం ముఖ్యాంశాలు...**

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు ఈ రోజు రాష్ట్రంలోనే అత్యద్భుతమైన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభించుకున్నందుకు యావత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలను, అధికారులను అభినందిస్తున్నాను.
- ప్రజలకు మేలు చేసే పవిత్రమైన దేవాలయంలాగాఈ కార్యాలయం పనిచేయాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పడింది. కలెక్టరేట్ అందుబాటులోకి వచ్చింది. మెడికల్ కాలేజ్ వచ్చింది. ఇక్కడే భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వచ్చింది. ఇంకా చాలా వచ్చాయి. భవిష్యత్తులో ఇంకా వస్తాయి.
- సింగరేణి కొత్తగూడెం నుంచే విస్తరించి ఈ రోజు అద్భుత ఆదాయ వనరుగా, ఉద్యోగాల వనరుగా సింగరేణి సిరుల కల్పవల్లిగా మన తెలంగాణ కొంగు బంగారంగా నిలిచిన గడ్డ మన కొత్తగూడెం ఇల్లెందు గడ్డ.
- భద్రాద్రి కొత్తగూడెం ప్రజా చైతన్యం ఉన్న జిల్లా
- కమ్యూనిస్టు విప్లవభావాలతో అనేక రకాల ఉద్యమాల్లో పాల్గొంటూ, అద్భుతమైన ప్రగతిశీల కార్యక్రమాలను ఈ ప్రాంతం చేపట్టింది.
- నాడు తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీసులు నన్ను అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెడితే ఇదే ఖమ్మం జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటం చేసి కడుపులో పెట్టుకున్నందుకు ధన్యవాదాలు
- మీ అందరి ఆశీర్వాద బలం, ఐక్య పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైంది.
- ఏడునర్నర ఎనిమిదేండ్ల క్రితం ఉన్న తెలంగాణకు నేటి తెలంగాణకు అసలు పోలిక, పొంతన లేదు
- ఆనాడు మన తలసరి ఆదాయం 87 వేల రూపాయలు. ఈ నాడు మన తలసి ఆదారం రూ.2.78 లక్షలు
- ఆనాడు మన జీఎస్డీపీ కేవలం రూ.5 లక్షల కోట్లు. ఈనాడు మన జీఎస్డీపీ 11.5 లక్షల కోట్లు.
- భారతదేశంలోనే తలసరి విద్యుత్ వినియోగంలో నంబర్‌వన్ స్టేట్ తెలంగాణ.
- 33 జిల్లాల్లో జిల్లా పరిపాలన కేంద్రాలతో పాటు మెడికల్ కాలేజీలను కూడా మంజూరు చేసుకున్నాం. అందులో భాగంగానే కొత్తగూడెం జిల్లాకు కూడా మెడికల్ కాలేజీ వచ్చినందుకు నాకు సంతోషంగా ఉంది.
- భద్రాద్రి దేవాలయానికి సమీపంలోనే 37 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో సముద్రాన్ని తలపించే విధంగా సీతమ్మవారి ఆనకట్ట కట్టుకుంటున్నాం.
- మిషన్ భగీరథతో ప్రతీ గ్రామానికి, తండాకు, కోయగూడానికి స్వచ్ఛమైన తాగునీరు
- మనిషి పుట్టినప్పటి నుంచి మరణించే వరకు ఏదో రకంగా సహాయం అందే విధంగా కార్యక్రమాలను అమలు చేస్తున్నాం.
- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నియోజకవర్గ అభివృద్ధి కోసం చాలా కృషి చేస్తున్నారు. ఆయన విజ్ఞప్తి మేరకు కొత్తగూడెం పట్టణానికి ముర్రేడు వాగు వరద బాధను తొలగించేందుకు ఎంత ఖర్చు అయినా పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. వారం పది రోజుల్లో ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం.
- కేంద్రంలో అధికారం చేపట్టిన బీజేపీ పార్టీ అనుసరించిన అసంబద్ధ, దుర్మార్గపూరిత విధానాల వల్ల మనకంటే గొప్పగా కాదు కనీసం మన స్థాయిలో పనిచేసినా మన రాష్ట్ర జీఎస్‌డీపీ 14 లక్షల కోట్ల రూపాయలుండేది. అంటే ఒక్క మన తెలంగాణ రాష్ట్రమే 3.5 లక్షల కోట్ల రూపాయలను కోల్పోయింది. ఒక రాష్ట్రమే ఇంత కోల్పోతే మిగతా దేశమంతా ఎంత నష్టపోయుంటుంది. అదేమాట నేను అసెంబ్లీలో కూడా చెప్పాను. ప్రజలు దీనిపై ఆలోచన చేయాలి.

## ఖమ్మం సిటీ బస్ స్టాండ్‌ను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 12, ప్రభాతవార్త :* ఖమ్మం పాత బస్ స్టాండ్‌ను ఆధునీకరించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సంకల్పించిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం సిటి బస్ స్టాండ్‌గా మార్చి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. నెంతో చరిత్ర కలిగిన ఖమ్మం బస్టాండ్‌ను రూ. 50లోలతో ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. అనంతరం సిటీ సర్వీసెసలను జెండా ఊపి ప్రారంభించారు. పాత బస్టాండ్‌ను పునసరుద్ధణ చేయడం పట్ల స్థానిక వ్యాపారులు వివిధ పనుల నిమిత్తం ఖమ్మం వచ్చే ప్రజలు, ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేస్తూ భారీ గజమాలలతో మంత్రి అజయ్‌కుమార్‌ని సత్కరించారు. ఎంపి నామా నాగేశ్వరరావు,



మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర, డీసీసీబీ చైర్మన్ నాగభూషణం, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ కళాకృతులతో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎమ్మెల్యే వనమా ఘనస్వాగతం

*భద్రాద్రికొత్తగూడెం ప్రభాతవార్త ప్రతినిధి*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయం, భారత రాష్ట్ర సమితి భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వివిధ కళాకృతులతో ఘనంగా స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ కొత్తగూడెం చేరుకోగానే లంబాడీ నృత్యాలు, కొమ్ము నృత్యాలు, కోలాటాలు, డప్పు వాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలికారు. ఈ కళాకృతులు సంక్రాంతి పండుగ నేడే వచ్చిందేమో అన్నట్లు చూపరులను మంత్రముగ్దులను చేసింది. ఏజెన్సీకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట వచ్చిన రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను ఆదిమ జాతుల నృత్యాలు, వేషధారణ ఆకట్టుకున్నాయి.